నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 15 జనవరి 2026 14 పేజీలు



## సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశమే
# మకర సంక్రాంతి

- ఆధ్యాత్మిక శుద్ధికి ప్రతీక కనుమ
- వాకిట్లో ముగ్గులు... వంటింట్లో పిండి వంటలు
- సంక్రాంతి శోభ సంతరించుకున్న గ్రామాలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

సంక్రాంతి, లేదా మకర సంక్రాంతి, హిందువుల ముఖ్యమైన పంటల పండుగ. ఇది జనవరిలో సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు జరుపుకుంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాల ప్రారంభం, శుభకాలం, ఆధ్యాత్మిక శుద్ధికి ప్రతీక. ఈ పండుగ భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజులు ఘనంగా జరుగుతుంది. దీనిలో భోగి మంటలు, పిండివంటలు, కొత్త బట్టలు, ముగ్గులు, పశువుల పూజ, దానధర్మాలు, సూర్యారాధన ఉంటాయి. ఇది చెడుపై మంచికి విజయాన్ని సూచిస్తుంది. పంటలు చేతికొచ్చే సమయం కాబట్టి ఇళ్ళన్నీ సంపదతో కళకళలాడతాయి. నేడు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది.

2లో



---

దూ... దూ... బసవన్న...
## సంబరాలు సంక్రాంతి
- పల్లెల్లో గంగిరెద్దుల సందడి

సూర్య గంభీరావుపేట

(వివరాలు లోపలి పేజీల్లో)

## జగిత్యాల నర్సింగ్ హాస్టల్‌లో కలకలం
- ప్రభుత్వ నర్సింగ్ హాస్టల్‌లో ఫోన్లు లాక్కొని విద్యార్థినుల నిర్బంధం

సూర్య జగిత్యాల ప్రతినిధి

(వివరాలు లోపలి పేజీల్లో)

## మొలంగూర్‌లో వైభవంగా వీరభద్రుని బ్రహ్మోత్సవాలు
- నేటి నుంచే ప్రారంభం

సూర్య, శంకరపట్నం

(వివరాలు లోపలి పేజీల్లో)

---

# వలపు వల.. దంపతుల ఎర
- సోషల్ మీడియా వేదికగా బ్లాక్‌మెయిల్ దందా - భార్యాభర్తల అరెస్ట్
- 24 గంటల్లో కేసు ఛేదించిన కరీంనగర్ రూరల్ పోలీసులు

సూర్య, కరీంనగర్

2లో



కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే....
# కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి
- కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి
- కేంద్ర మంత్రి సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

సూర్య, కరీంనగర్

2లో



# సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశమే మకర సంక్రాంతి

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**

పండుగ ప్రాముఖ్యత ఉత్తరాయణ పుణ్యకాలం దక్షిణాయణం ముగిసి, ఉత్తరాయణం ప్రారంభమయ్యే పవిత్రమైన సమయం కావున ఈ రోజును దేవతల రోజుగా భావిస్తారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు పొంగలి వండి, పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. కొత్త బట్టలు ధరిస్తారు. పశువులకు, ముఖ్యంగా ఆవులకు, ఎద్దులకు పూజలు చేస్తారు. మాంసాహార ప్రియులకు ప్రత్యేక వంటకాలు ఉంటాయి.నదీ స్నానాలు, దానధర్మాలు, సూర్యారాధన, ఇంటి ముందు ముగ్గులు వేయడం, కొత్త అల్లుళ్ళను ఆహ్వానించి, ఆనందంగా గడపడం వంటివి సంక్రాంతి సంప్రదాయాలు. రైతులకు పంట చేతికొచ్చే సమయం, అందుకే ధాన్యంతో సంపద నిండి ఉంటుంది. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా గడిపే పండుగ, ఉమ్మడి కుటుంబ స్ఫూర్తిని గుర్తుచేస్తుంది. వివాహాలు, ఇతర శుభకార్యాలకు మంచి సమయం ప్రారంభమవుతుంది. ఈ విధంగా సంక్రాంతి పండుగ ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, కుటుంబ బంధాలు, పంటల సంబరాల కలయికగా పేర్కొంటారు.



# వలపు వల...దంపతుల ఎర

## - సోషల్ మీడియా వేదికగా బ్లాక్‌మెయిల్ దందా - భార్యాభర్తల అరెస్ట్

## - 24 గంటల్లో కేసు ఛేదించిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**

సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అమాయకులను వలలో పడేసి, నగ్న వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న భార్యాభర్తల అక్రమ దందాను కరీంనగర్ రూరల్ పోలీసులు బట్టబయలు చేశారు. ఈ కేసును 24 గంటల్లో ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం గత రెండు సంవత్సరాలుగా కరీంనగర్ రూరల్ మండలం ఆరేపల్లిలోని శ్రీ సాయి నివాస అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న భార్యాభర్తలు, ఇన్‌స్టాగ్రామ్‌లో యువతిని చూపించే ఫోటోలు, పోస్టులు పెట్టి పలువురిని ఆకర్షించేవారని దర్యాప్తులో తేలింది. సంప్రదించిన వ్యక్తులను అపార్ట్‌మెంట్‌కు రప్పించి డబ్బుల కోసం శారీరక సంబంధాలకు పాల్పడేవారని, ఆ సమయంలో భర్త రహస్యంగా నగ్న వీడియోలు రికార్డు చేసి బ్లాక్‌మెయిల్‌కు ఉపయోగించే వాడని పోలీసులు వెల్లడించారు. ఈ విధంగా సుమారు 100 మందికి పైగా వ్యక్తుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. వాటితో అపార్ట్‌మెంట్ ఈఎంఐలు, కారు కొనుగోలు తదితర విలాసాలకు ఖర్చు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల కరీంనగర్‌కు చెందిన ఓ వ్యక్తిని ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలంటూ బెదిరించడంతో, బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీపీ శ్రీ విజయ్‌కుమార్ ఆదేశాల ప్రకారం సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించారు. ఈరోజు ఉదయం టేస్టీ




దాబా వద్ద అనుమా నాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి కారును, నగ్న వీడియోలు ఉన్న మొబైల్ ఫోన్లను, సంబంధిత ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయ స్థానంలో హాజరుపరచగా, 14 రోజుల రిమాండ్ విధించి జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు మంచిర్యాల జిల్లాకు చెందినవారని, వారికి కుమారుడు, కుమార్తె ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసును వేగంగా ఛేదించినందుకు కరీంనగర్ రూరల్ పోలీస్ సిబ్బందిని ఏసీపీ విజయ్‌కుమార్ అభినందించారు.

## కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే....

# కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి

**సూర్య కరీంనగర్**

కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లను గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నయాపైసా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ తోపాటు అధికారంలోకి లేని బీఆర్ఎస్ కు ఓటేయడంవల్ల అభివృద్ధి ఆగిపోయే ప్రమాదముందని తెలిపారు.బుధవారం బీఆర్ఎస్ కు చెందిన 51వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మల్లంపహడ్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్, 46వ డివిజన్ సీనియర్ నేతలు ప్రమోద్ రావు, గాజె శివరాం బీజేపీలో చేరారు. వీరితోపాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమక్షంలో



కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బండారు వేణు, సాధినేని మునీందర్, ప్రమోద్ రావు, గాజె శివరాం మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చిన నిధులవల్లే కరీంనగర్ కార్పొరేషన్ లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బండి సంజయ్ కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను తీసుకురావడంవల్లే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు స్మార్ట్ సిటీ నిధులు, అమృత్ నిధులుసహా అనేక రూపాల్లో కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ చేస్తున్న క్రుషికి ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, నగర మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్:**



భోగి పండుగ సందర్భంగా బుధవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, రోగులకు ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రమేష్, బిసి జేఏసి అధ్యక్షులు సంధ్యల వెంకన్న, ఉప సర్పంచ్ బండి నరేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, వడ్లకొండ కిరణ్, గండికోట సంపత్, శేఖర్, ఎండి. బాబర్ తదితరులు పాల్గొన్నారు. పండగ పూట గర్భిణీ స్త్రీలకు, ఇతర రోగులకు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడంతో వారు పండగ పూట తమ కుటుంబ సభ్యులే వచ్చి ఇచ్చారని భావిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

# పంచాయతీలకు నిధుల విడుదల పట్ల ప్రణవ్ బాబు హర్షం

**సూర్య, హుజురాబాద్**



సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో కూడా రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్తున్నామని, సన్న వడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లించామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలింగ్ బూత్ ల ఏర్పాటు పై రాజకీయ నాయకులతో సమావేశం

**సూర్య, హుజురాబాద్**



పురపాలక సంఘ 2వ సాధారణ ఎన్నికలు - 2026 లను పురస్కరించుకొని హుజురాబాద్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల ఏర్పాటు పై బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం హుజురాబాద్ పురపాలక సంఘం పరిధిలో మొత్తం 30 ఎన్నికల వార్డులకు సంబంధించి గుర్తించిన మొత్తం 60 పోలింగ్ బూతుల చిత్తు జాబితా ముసాయిదా రూపొందించామని అన్నారు. ఈ జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు కావాలనుకునే రాజకీయ పార్టీలు సూచనలు చేయాలని అన్నారు. వారిచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, బిజెపి అధ్యక్షులు తూర్పాటి రాజు, టిడిపి అధ్యక్షులు రామగిరి అంకూస్, సిపిఐ అధ్యక్షులు రాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలో విజేతలకు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల వివిధ కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ చూపి బహుమతులు సాధించిన కరాటే విద్యార్థులను ఘనంగా సన్మానించినట్లు గ్లోబల్ షోటోకాన్ కరాటే అకాడమీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ ఎస్కే జలీల్ తెలిపారు. కరాటే పోటీలలో 12 గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వేల్పుల రత్నం, భీమోజు సదానందం, చందుపట్ల జనార్ధన్, పొడిశెట్టి వెంకట్ రాజం, మహమ్మద్ ఖాలీద్ హుస్సేన్, సొల్లు సారయ్య, మండల యాదగిరి, ఉప్పు శ్రీనివాస్ పటేల్, కొలిపాక సమ్మయ్య, గోస్కుల మధు, నాగమణి, లక్ష్మణమూర్తి, ఎండి. సలీం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డూ... డూ... బసవన్న...

# సంబరాలు సంక్రాంతి

**- గంగిరెద్దులతో సంక్రాంతికి కల - పల్లెల్లో గంగిరెద్దుల సందడి**

**- హరిదాసులు హరిలో రంగ హరి అంటూ చిందులు**

**- పతంగులతో యువత హల్ చెల్**

**సూర్య గంభీరావుపేట**

తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను అబ్బురపరిచే విధంగా సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలు జరుపుకుంటారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో సంక్రాంతి పండుగ వస్తుంది కాబట్టి రైతుల పండుగగా దీన్ని అభివర్ణిస్తారు. ఈ పండుగ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది పల్లె వాతావరణం. పాడి పంటలు వివిధ పనులపై గ్రామాల నుండి పట్టణాలకు వలస వచ్చిన వారంతా సంక్రాంతి పండుగ సందర్భంగా వారి స్వగ్రామాలకు చేరుకుంటారు. చలి పులిని తరిమి కొడుతూ చలి మంటలు వేసుకుంటారు. తమ లోని పాత ఆలోచనలను ఆ అగ్నికి ఆవుతాయి కొత్త ఆలోచనలు చిగురించాలని అగ్ని దేవుడిని వేడుకుంటారు.







**- రంగురంగుల ముగ్గులు**

ఇంటి ముందర రంగురంగుల ముగ్గులు వేస్తారు. వాటిపై పూలతో అలంకరణలు చేసి వాటి చుట్టూ గొబ్బెమ్మ పాటలు పాడుతుంటారు. పలు పిండి వంటలు వేసి సూర్యదేవుడికి ప్రసాదంగా సమర్పిస్తారు.

**- పల్లెల్లో గంగిరెద్దుల విన్యాసాలు**

చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ డోలు సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత నృత్యాలు చేయిస్తుంటారు." అయ్య గారికి దండం పెట్టు.. అమ్మ వారి ముందు డాన్స్ చెయ్.. చిన్నదొరను సంబర పెట్టు. అంటూ సంక్రాంతి వేల గంగిరెద్దుల వాళ్లు ఊరు వాడ సందడి చేస్తున్నారు. కనుమరుగయ్యే దశలో ఉన్న కలను గంగిరెద్దుల వాళ్లు బుక్ కోసం స్వస్థలాలు వదిలి సంక్రాంతి పండగకు ఇంటింటికి తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తూ యాచిస్తున్నారు. కంప్యూటర్ యుగంలోనూ డు డు బసవన్నల విన్యాసాలతో సంక్రాంతి పండగ విశిష్టతను తెలియజేస్తున్నారు.

**- హరిదాసుల కీర్తనలతో...**

హరిలో రంగ హరి... అంటూ నడి నెత్తిపై నుండి నాసికదాకా తిరుమణి పట్టేలతో కంచ గజ్జలలు ఘల్లు ఘల్లుమనగా చిందులు తొక్కుతూ చేతుల్లో చిరుతలు బోడి తలపై రాగి అక్షయపాత్ర పెట్టుకొని హరిదాసులు ప్రత్యక్షమవుతారు.

**- పతంగులు ఎగురవేస్తూ..**

గ్రామాల్లో చిన్నారులు, యువకులు పతంగులు ఎగురవేస్తూ ఆనందోత్సవాల మధ్య సందడి చేస్తారు. ప్రజలు పిండి వంటలు చేసుకుని బంధువులతో విందు వినోదాలలో పాల్గొంటారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్య తంగళ్లపల్లి**



గండి లచ్చపేట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా మొదటి బహుమతి కాసారపు హరీష, రెండో బహుమతి బల్లెపూ ప్రసన్న, మూడో బహుమతి పొట్టోళ్ల శ్రావణిలు నిలిచారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వాహకులు బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 3000 వేల రూపాయల పట్టుచీర, రెండో బహుమతి 2000 వేల రూపాయల చీర, మూడో బహుమతి 1000 వేల రూపాయల చీర బహుమతులుగా ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా మండల ప్రజలకు, గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య, ఉపసర్పంచ్ పుట్ట భాను, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి దేవేందర్ యాదవ్, వార్డు మెంబర్లు పుట్ట దేవరాజ్, భామనగారి రవి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బోన్ల శ్రీశైలం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుచ్చన్న గారి శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బల్లెపు శ్రీనివాస్, నాయకులు పొన్నం శంకర్, దేవుని రమేష్, మహిళలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బోటిమీదిపల్లె లో ముగ్గుల పోటీలు

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని బోటిమీదివానిపల్లె గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ గౌరవేణి శ్రీవాణి సుమన్ ముగ్గులపోటిలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి శ్రీవాణి సుమన్ మాట్లాడుతూ గ్రామంలో సంక్రాతి పండుగ వేల ఆడపడుచులందరిని కలుసుకోవడం, వారితో సరదాగా ముగ్గుల పోటీలు నిర్వహించుకోవడం, గెలుపొందిన వారికీ చిరు కనకగా బహుమతులను అందజేసింది. గ్రామస్తులకు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో గోదాదేవి కల్యాణోత్సవం

**సూర్య బోయినపల్లి**



మండలం విలాసాగర్ గ్రామ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి-గోదాదేవి గోదా కల్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గట్టుబూత్కూర్ సర్పంచ్ పాలకవర్గం, గర్షకుర్తి సర్పంచ్, చిన్న ఆచంపెల్లి, పెద్ద ఆచంపెల్లి గ్రామాల పాలకవర్గాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాట్రేగుల కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**



మండెపల్లి గ్రామంలో రాములవారి గుట్ట వద్ద సంక్రాంతి సందర్భంగా పశువులకు జాజు నూనె రాసి కాట్రేగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు పశువులను దైవంగా భావించి పూజించారు. అంతరించిపోతున్న సాంస్కృతి సంప్రదాయాలను పునరుద్ధరించే సందర్భంలో సర్పంచ్ గాధగోనిసాగర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శీతాకాలంలో పశువులకు వచ్చే గాలి కుట్టు వంటి వ్యాదుల నుండి రక్షణ లభిస్తుందని మంటల వేడి మరియు పొగ పశువుల ఆరోగ్యానికి మేలు చేస్తుందని రైతులు నమ్ముతారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గాధగొనిసాగర్, ఉప సర్పంచ్ యాస సందీప్, వార్డ్ మెంబర్ అమరగొండ ప్రభుదాస్, మూర్తి మైపాల్ రెడ్డి, రాయి పెల్లి కిష్టారెడ్డి ఆసాని మైపాల్ రెడ్డి, కరోబార్ దూర్మట్ల లచ్చిరెడ్డి, హరి కృష్ణ, కొమ్మెట దేవయ్య, దాసరి దేవయ్య, కొల మల్లేశం రైతులు పాల్గొన్నారు.

## జిపి సిబ్బందికి పండుగకు కానుక అందజేత

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట గ్రామపంచాయతీ సిబ్బందికి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సర్పంచ్ ఎం రాజు, పాలకవర్గం ఆధ్వర్యంలో సిబ్బంది, కార్మికులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించి, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది, కార్మికుల సేవలు ఎంతో అమోగమన్నారు. పండుగ వేళ జిపి కార్మికులను గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ, కార్యదర్శి చంద్రశేఖర్, వార్డుసభ్యులు రాకం సుమన్, మామిడి శ్రీనివాస్, రేగుల కార్తీక్, మామిడి సుశీల, కునబోయిన రఘు, చేరాల వంశీ, దయ్యాల మహేష్, కునబోయిన దేవయ్య, మామిడి రాజు, ఎర్రోజు రవితేజ, కొట్టే వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో ముగ్గుల సంబరాలు

**- ఉత్సహంగా పాల్గొన మహిళలు, చిన్నారులు**

**- ఆకట్టుకున్న రంగవల్లులు**

**- బహుమతులు అందజేసిన సర్పంచ్ లక్ష్మారెడ్డి**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అంబరాన్నంటాయి. భోగి పర్వదినం పురస్కరించుకొని శ్రీ మహాదేవ శివాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికలో పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొని, సంక్రాంతి పండుగ విశిష్టత కూడిన చిత్రాలతో ముగ్గులు వేసి విశేషంగా అకట్టుకున్నారు. అనం తరం ప్రథమ బహుమతి గెలిచిన జంగిలి మమత, ద్వితీయ బహుమతి నూకల మరి మౌనిక, తృతీయ బహుమతి కులేరు శైనితతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, పాలకవర్గ సభ్యులు బహుమతులను అందజేశారు. అంతే కాకుండా గ్రామపంచాయతీ కార్మికులకు సైతం బహుమతులను అందజేశారు. సర్పంచ్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలలో ఉత్సహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ముగ్గులలో తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడం హర్షనీయమన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలి పారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు కొడిమ్యాల శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు కస్తూరి స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 15 జనవరి 2026 4


# జగిత్యాల నర్సింగ్ హాస్టల్‌లో కలకలం

## - ప్రభుత్వ నర్సింగ్ హాస్టల్‌లో ఫోన్లు లాక్కొని విద్యార్థినుల నిర్బంధం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ హాస్టల్‌లో విద్యార్థినుల ఫోన్లు లాక్కొని సంక్రాంతి పండుగకు పంపించకుండా సంబంధిత ఉద్యోగి గదుల్లో నిర్బంధించిన సంఘటన బుధవారం తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన విద్యార్థినుల స్వేచ్ఛ, భద్రత, మానవ హక్కులపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో, అదీ బాలికల హాస్టళ్లలో ఇలాంటి చర్యలు చోటుచేసుకోవడం ఆందోళన కరమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పండుగ అనేది కుటుంబాలతో గడిపే సమయం, అలాంటి వేళ, సరైన ప్రకటన లేకుండా విద్యార్థినుల వ్యక్తి గత కమ్యూనికేషన్‌ను ఆపివేయడం, నిర్బంధం వంటి పరిస్థితులు సృష్టించడం నైతికంగా, పరిపాలనపరంగా సమర్థనీయం కాదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ డాక్టర్. బోగ శ్రావణి దృష్టికి వెళ్లగానే ఆమె వెంటనే స్పందించి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి, హిందూ విద్యార్థినులను తక్షణమే వారి సొంతింటికి పంపించాలని కోరారు. దీనిపై జిల్లా వైద్యాధికారి వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భోగ శ్రావణితో అన్నట్లు ఆమె స్పష్టం చేశారు. విద్యార్థినులపై పాలకులుగా కాకుండా, సంరక్షకులుగా వ్యవహరించాల్సిన బాధ్యత హాస్టల్ నిర్వాహకులపై ఉంటుండగా ఇటువంటి ఘోరమైన చర్యలకు పాల్పడడాన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండిచారు. నియమాలుశీటే అవి స్పష్టంగా, సమానంగా, మానవీయంగా అమలవ్వాలి కానీ మతం, లింగం, నేపథ్యం అనే తేడాలు లేకుండా విద్యార్థినులందరికీ సమాన హక్కులు కల్పించాల్సిందేనని, ఈ ఘటనపై నిష్పాక్షిక విచారణ జరగాలనీ ప్రజలు కోరుతున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్ పరిపాలనపై పర్యవేక్షణ పెంచడం, ఫిర్యాదు వ్యవస్థలను బలోపేతం చేయడం అత్యవసరం ఎంతైనా ఉందని అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.

**- విద్యార్థినులను గదిలో బంధించడం దారుణం**

**- ఎన్నం కిషన్ రెడ్డి,**

**జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు**

సాంకేతిక ఎంతో అభివృద్ధి చెందిన ఈ సమయంలో అనాగరిక చర్యలకు పాల్పడడం క్షమించరానిదని జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల హాస్టల్ విద్యార్థులను సంక్రాతి పండుగకు పంపించ కుండా వారి సెల్ ఫోన్లను లాక్కొని గదిలో నిర్భందించడం దారుణమన్నారు. నిర్వాహకులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని విద్యార్థినిల పట్ల కఠినంగా వ్యవహరించిన ఉద్యోగులు వారికి క్షమాపణ చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సంఘటన సభ్యసమాజం సిగ్గు పడేలా ఉందని చెబుతూ జిల్లా కలెక్టర్ స్పందించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

## వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ రఘు

**సూర్య మెట్‌పల్లి**



వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ చిట్నేని రఘు నియామకం అయినట్లు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమండ్ల మహేష్ బుధవారం తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్ క్రీడ అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి, అదేవిధంగా జిల్లాలో యువ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి డాక్టర్ రఘు కృషి చేస్తారని పేర్కొంటూ ఈ నియామకం జరిపినట్లు తెలిపారు. జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడను మరింత ప్రోత్సహించడానికి డాక్టర్ రఘు చిట్నేని సలహాలను, సూచనలను పాటిస్తామని పేర్కొన్నారు. డాక్టర్ రఘు నియామకం పట్ల అసోసియేషన్ సభ్యులు, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. కాగా నూతనంగా జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ రఘు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన నియామకం పట్ల సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**సూర్య మల్లాపూర్**

మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో భోగి, సంక్రాంతి పండుగా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆద్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులుగా చీరలను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై 'అరైవ్-ఎలైవ్ కార్యక్రమం

**- ఎస్ఐ ఉదయ్ కుమార్**

**సూర్య వెల్గటూర్**




రోడ్డు భద్రత పై 'అరైవ్-ఎ లైవ్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎ రైవ్-ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎ రైవ్-ఎలైవ్ కార్యక్రమాన్ని బుధవారం వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అవగాహన కల్గి ఉండాలని సూచించారు.ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహన దారులు, ప్రజలు రోడ్డు భద్రత,నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని,ఎల్మేట్ తప్పనిసరిగా ధరించాలి. మద్యం సేవించి వాహనము నడపడం,వేగా పరిమితి పాటించడం, సిట్ బెల్టు వినియోగం,మొబైల్ ఫోన్ వాడకం వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మురళీ గౌడ్,సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రావు,జక్కుల మహేష్,బందెల ఉదయ్,ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల పరిధిలోని గుల్లకోట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చుంచు ఆశవ్వ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వీరి భర్త రాయమల్లు గతంలోనే మృతి చెందారు,వీరికి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు కలిగి ఉన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి. గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,అండగా నిలిచారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల కు సంబంధించి పూర్తిగా సొంత ఖర్చులతో నిర్వహించారు,అనంతరం శవ యాత్రలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో భోగి పండుగ

**సూర్య జగిత్యాల అర్బన్**



మకర సంక్రాంతి పండుగకు ముందు రోజున జరిపే భోగి. ఇది సంక్రాంతి వేడుకులకు నాంది పలుకుతుంది. అయితే భోగి పండుగ వేళ ప్రధానమైనది భోగి మంటలు. భోగి మంటలు అంటే కేవలం నిప్పు పెట్టడం కాదు. ఇది గతాన్ని వదిలి భవిష్యత్తును సానుకూలంగా ఆహ్వానించడానికి ప్రతీక. అయితే నేటి ఆధునిక యుగం లో భోగి మంటలు అంటే పాత వస్తువులు కాల్చడం అనేలా చేస్తున్నారు. ఈనేపథ్యంలో సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజైన భోగి పండుగ రోజు జరిపే ముఖ్యమైన వేడుక భోగి మంటలు. గతం తాలూకు కష్టనష్టాలను ఆ మంటల్లో తగలబెట్టి భౌతిక, ఆధ్యాత్మిక శుద్ధి ని సాధించి కొత్త ప్రయాణాన్ని, సుఖ సంతోషాలను కోరుకుంటారు. దక్షిణాయణం లో ఎదురైన కష్టాలు, బాధలు, చెడు అలవాట్లను భోగి మంటల ద్వారా అగ్ని దేవుడి కి సమర్పించి, రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలతో, సానుకూల శక్తితో ముందుకు సాగాలని కోరుకుంటూ ఈ భోగి మంటల వేడుక జరుపుకుంటారని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడప గంగారాం, ఉపాధ్యక్షులు కూతురి నరేందర్, ప్రధాన కార్యదర్శి జున్ను సంతోష్, కోశాధికారి చిత్తారి లింగారెడ్డి, చింతల గంగాధర్, చందా రాధా కిషన్, జున్ను నాగరాజు, కూతురి శేఖర్, మేళ్ళ కిరణ్, తుమ్మనపెల్లి సంతోష్, ఏనుగుల రాజేందర్,ముద్దం రాము, వేముల గోపాల్, శ్రీనివాస్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుడిని సన్మానించిన నాయకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల అర్చక సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన భూపతిపూర్ గ్రామ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు కాకుస్తం వంశీకృష్ణని గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ గౌడ్,జక్కుల చంద్రశేఖర్,ఆలయ చైర్మన్ సంకోజి మహేష్,కమిటీ సభ్యులు నాగెల్లి తిరుపతి, అర్చకులు వెంకట రమణ,ప్రదీప్ పాల్గొన్నారు.

## చరవానిలు వద్దు పుస్తకాలు ముద్దు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఆర్‌పిఆర్, రీడ్ విలేజ్ ఓపెన్ లైబ్రరీ అనే కార్యక్రమంలో భాగంగా ఓపెన్ లైబ్రరీఆర్గనైజర్ ఎ.ప్రేంసాగర్ మాట్లాడుతూ పిల్లలకు,యువతకు పుస్తకాలను దగ్గర చేయడమే ఉదేశ్యశీగా ఈ కార్యక్రమన్ని చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల కథల పుస్తకాలు,యువకులుకు స్ఫూర్తిదయాక పుస్తకాలు,పోటీ పరీక్షల పుస్తకాలు, వివిధ నవలలు ప్రదర్శించడం జరిగింది. చిన్నపిల్లలు కథల పుస్తకాలు చదివి కథల ద్వారా నీతినీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు ఎనగందుల రోజా రమేష్, గుమ్మడి రాజకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు తనుగుల శ్రీనివాస్, సురేష్,జీపీఓ మహేష్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూరు మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, మన్నే జితేందర్, ఎలుక రమేష్, ఎల్కటూరి శ్రీధర్ అడ్వకేట్, హర్షవర్ధన్,మన్నే సురేష్ గ్రామ పెద్దలు యువకులు, మహిళలు, పిల్లలు తదిదరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే... కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - పేదల సొంతింటి కల సాకారం - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - సుల్తానాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని...అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని 2,3,4,5 వార్డుల్లో అర్హులైన 47 మంది లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణా రావు భూమి పూజ చేసి ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పట్టణంలో సొంతిల్లు లేని పేద ప్రజలు అనేక మంది ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలకు



ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇంటి ఓనర్లను చేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేదని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమేష్, మున్సిపల్ అధికారులు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్,అంతటి అనయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ కౌన్సిలర్లు,బిరుదు సమత కృష్ణ, గాజుల రాజమల్లు, ఎండీ నిషాద్ రఫిక్, ఉట్ల వర ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్ శ్రీగిరి శ్రీనివాస్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల సృజనాత్మకత వెలికి తీసే వేదికలుగా ముగ్గుల పోటీలు

## - మోట్లపల్లి సర్పంచ్ తులా మనోహర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతను వెలికి తీసే వేదికలుగా నిలుస్తాయని మోట్లపల్లి సర్పంచ్ తుల మనోహర్ రావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మోట్లపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు మన సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా వేసినా వివిధ రకాల రంగవల్లులు అలరించాయి. ఈ సందర్భంగా సర్పంచ్ తుల మనోహర్ రావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంలో మన ఇంటి ముందర వేసే ముగ్గులు మన కుటుంబ విలువలను ఆత్మీయతను ప్రతిబింబిస్తాయన్నారు. ఈ పోటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న కళ ప్రతిభను వెలికి తీసి మన సాంప్రదాయాలను భావితరాలకు అందించడమే ముగ్గుల పోటీల ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలు గా జిపిఓ స్వాతి, ఏఈఓ స్పందన వ్యవహరించారు. మొదటి బహుమతి రూ 2 వేల రూపాయలు, రెండవ బహు



మతి ఒక వెయ్యి రూపాయలు, మూడవ బహుమతి రూ 5 వందల రూపాయల విలువచేసే బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను స్థానిక కీర్తిశేషులు తుల శకుంతల దేవి-రామ్ కిషన్ రావు జ్ఞాపకార్థము వారి కుమారులు స్థానిక సర్పంచు తుల మనోహర్ రావు, ఆయన సోదరుడు తుల మధుకర్ రావు, కీర్తిశేషులు దోమ్మటి చంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు స్థానిక ఆలయ కమిటీ చైర్మన్ దొమ్మటి రవి, కీర్తిశేషులు మేకల యశోద జ్ఞాపకార్థము ఆమె కుమారుడు కోడలు రేషన్ డీలర్ మేకల లక్ష్మీ-మల్లేశంలు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సర్పంచుతో పాటు పాలకవర్గం పలువురిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ ఆర్ ఎస్సై అలుగువెల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను చైతన్యం పరిచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించడం మంచి శుభ పరిణామమన్నారు.ప్రతియేట ఇలాంటి సాంప్రదాయాలను కొనసాగించాలని అందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామంలో ఇదే కాకుండా యువతను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుల మనోహర్ రావు, ఉప సర్పంచ్ బొమ్మెల సుమలత-సదయ్య, సిరిసిల్ల ఆర్ఎస్ఐ అలుగువెల్లి శ్రీధర్ రెడ్డి, జి పి ఓ స్వాతి, ఏ ఈ ఓ స్పందన, ఆలయ కమిటీ చైర్మన్ దోమ్మటి రవి, వార్డు సభ్యులు బెజ్జాల సంపత్, అనుముల రమేష్, దోమ్మటి పోషాలు, సముద్రాల వసంత-రాజేశం, బెజ్జాల మానస రవి,రేషన్ డీలర్ మేకల లక్ష్మి-మల్లయ్య, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# పిఎంపి వైద్యుడికి దేహశుద్ధి..!?

- తీరు మార్చుకొని పీఎంపి వైద్యుడు
- పెద్దల చొరవతో యువతికి క్షమాపణ
- సద్దుమణిగిన సంఘటన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఓ పిఎంపి వైద్యుడిపై యువతి కుటుంబ సభ్యులు దాడి చేసి దేహశుద్ధి చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.మండల కేంద్రంలోని ఓఆర్ఎంపి వైద్యుడు స్థానిక యువతి అనారోగ్యానికి గురికావడంతో వైద్య చికిత్స కోసం యువతి ఇంటికి వెళ్ళాడు. ఆ యువతి ఇంటిలో ఎవరు లేకపోవడాన్ని ఆసరాగా తీసుకున్న పిఎంపి వైద్యుడు యువతితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఆ యువతి కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆగ్రహించిన యువతి కుటుంబ సభ్యులు పిఎంపి వైద్యుని ప్రథమ చికిత్స కేంద్రం వద్దకు వచ్చి దేహశుద్ధి చేశారు. దీంతో విషయం తెలుసుకున్న పలువురు గ్రామ పెద్దలు ఇరువురిని సయోధ్య కుదిర్చి పిఎంపి వైద్యునితో యువతీకి క్షమాపణ చెప్పించారు. దీంతో ఈ సంఘటన సద్దుమణిగింది. కాగా ఈ పిఎంపి వైద్యుడు గతంలో పలువురు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సందర్భాలు చాలా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇలాంటి పిఎంపి వైద్యుల తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి కీచకమైన పిఎంపీలు మండలంలో అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనలు చెప్పుకోలేకపోతున్నట్లు సమాచారం. ఇలాంటి పిఎంపీలపై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

# సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలోని నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ను బుధవారం జాతర కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవరి 28 నుండి 31 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఛైర్మెన్ ముత్యాల తిరుపతి, సర్పంచ్ గోగు రాజయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముత్యాల నరేశ్, జాతర కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మల్లేశం ప్రధానకార్యదర్శి శంకరయ్య, సహయ కార్యదర్శి ముత్యాల జగన్, కోశాధికారి కనకట్ల స్వామి, కార్యవర్గ సభ్యులు నర్సయ్య, రాజేశం, వెంకటస్వామి, రాజయ్య, సత్యనారాయణ, శంకర్, దేవయ్య, సారయ్య, స్వామి, ఐలయ్య, భూమయ్య, తిరుపతి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కలవేన అశోక్ తండ్రి క్రీ.శే.కలవేన కనకయ్య స్మారకార్థం వార్డుల వారీగా క్రికెట్ టోర్నమెంట్‌ను చొప్పరి శంకర్ టాస్ వేసి ప్రారంభించారు. ఆయనతో పాటు కలవెన సంపత్, సబ్బు శ్రీనివాస్, ఆర్గనైజర్లు శిలారపు మహేష్, ఎంచర్ల తిరుమలేష్ గ్రామస్తులు పాల్గోన్నారు.

# రామాలయంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో బుధవారం ఘనంగా గోదాదేవి కళ్యాణ వేడుకలు జరిగాయి. భోగి సందర్భంగా దేవాలయంలో అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక-ప్రశాంత్‌తో పాటు భారీగా భక్తులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని బుధవారం సుల్తాన్ పూర్ గ్రామంలోని గణేష్ నగర్ విలేజ్ లెవెల్ క్రికెట్



టోర్నమెంట్ నిర్వహించారు. క్రీడాకారులకు వార్డు సభ్యురాలు కవిత-రాజు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు మాట్లాడుతూ, యువకులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. యువకులులో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొంటూ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు సతీష్,స్వామి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్‌ను సన్మానించిన శివరామకృష్ణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఇటీవల స్వామి వివేకా



నంద స్ఫూర్తి పురస్కార అవార్డు అందుకున్న సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ను శ్రీరాంపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మాదాసి సతీష్, ఏఎంసీ డైరెక్టర్లు ఎనగంటి రవి, చలిగంటి రామ చంద్రం, వార్డు సభ్యులు, నాయకులు తాండ్ర రాజేష్, దుస్స సదయ్య, పందిళ్ళ ఉపసర్పంచ్ ధర్మల రవి, తాండ్ర సురేష్, సోన్నాయి టెంకం వంశీకృష్ణ, తాండ్ర గోవర్ధన్, తాండ్ర రాకేష్, కొంతం మహేందర్, ఆది, నక్కలగిరి ఉన్నారు.

## వీణవంకలో
# 'మినీ మేడారం' స్వర్ణోత్సవ సంబరాలు

**- భక్తులకు ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు**
**- జాతరను విజయవంతం చేయాలని ఉదయానందన్ రెడ్డి పిలుపు**

**సూర్య, వీణవంక**

కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో 'మినీ మేడారం'గా ప్రసిద్ధి చెందిన సమ్మక్క-సారలమ్మ జాతర ఈ ఏడాది 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా " స్వర్ణోత్సవ " వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. బుధవారం గ్రామస్తులతో కలిసి యువ్ టివి అధినేత పాడి ఉదయానందన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి జాతర పనులను అధికారికంగా ప్రారంభించారు.



**- 50 ఏళ్ల ఘన చరిత్ర...**

ఈ సందర్భంగా ఉదయానందన్ రెడ్డి మాట్లాడుతూ...1976లో పాడి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ జాతర, ప్రస్తుతం పాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతూ నేటికి 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషదాయకమన్నారు. రాజకీయాలకు అతీతంగా, మన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలను నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి రెండు ఏళ్లకోసారి జరిగే ఈ జాతరకు పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛమైన త్రాగునీరు, వసతి గృహాలు, 24 గంటల వైద్య సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రఘుపాల్ రెడ్డి, దాసారపు ప్రభాకర్, సర్పంచ్ సారమ్మ - సారయ్య, అమృత ప్రభాకర్, మధుకర్ రెడ్డి, మడుగురి సమ్మిరెడ్డి, హమీద్, మేకల సమ్మిరెడ్డి, మోటం విష్ణు, లక్ష్మణ్, కొమురయ్య, భిక్షపతి, రాజు, చిట్టి బాబురావుల తో పాటు వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తులందరూ ఈ జాతరలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందలని ఉదయానందన్ రెడ్డి కోరారు.



# సీఎం కప్ యోగా పోటీలు విజయవంతం చేద్దాం

**- సర్దార్ రవీందర్ సింగ్**

**సూర్య, కరీంనగర్**

చీఫ్ మినిస్టర్ కప్ 2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో జరిగే యోగా పోటీలను విజయవంతం చేయాలని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ కార్యవర్గ సమావేశం బుధవారం కరీంనగర్ లోని తారక హోటల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేటగిరీలలో క్రీడాకారులను ప్రతిభను గుర్తిస్తూ వారిని ప్రోత్సహించడంలో ఈ సీఎంకప్ పోటీలు దోహదపడతాయన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీల విజయవంతంగా నిర్వాహణలో వివిధ స్థాయిలో అసోసియేషన్ బాధ్యులు భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు జిల్లా క్రీడల అధికారి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లా క్రీడలు యువజన అధికారి



శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండే క్రీడాకారులను గుర్తిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు నిర్వహించే సీఎంకప్ పోటీలను అన్ని స్థాయిలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ పోటీలో యోగాకు ప్రాధాన్యతనిస్తూ గ్రామ స్థాయి నుండి పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. పిల్లల మొదలు పెద్దల వరకు అందరూ ఈ పోటీలో పాల్గొనేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. అదేవిధంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను సమీక్షించారు. రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలో పతకాల సాధనే ధ్యేయంగా పలు కార్యక్రమాలను జిల్లా కార్యవర్గం రూపొందించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని సమస్త క్రీడా సంఘాలు సీఎం కప్పు వివిధ స్థాయిలో నిర్వహించుటకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థకు సహకారం అందించాలని కోరినారు, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి స్వరూపాచారి సహాయ కార్యదర్శి ఏ ఆనంద కిషోర్ కోచ్ లు పి మల్లేశ్వరి ప్రవళిక సంపత్ వికాస్ జనగామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లపై పార్టీల నాయకులతో సమావేశం

**సూర్య, జమ్మికుంట**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ లలో ఫిర్యాదుల మేరకు మరో క్కసారి పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన పోలింగ్ స్టేషన్ల సమస్యలను ఆయన విశదీకరించి,దానిపై రెండు,మూడు రోజుల్లో పోలింగ్ స్టేషన్లను పరిశీలించనైనది అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణిలతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు

**సూర్య, గన్నేరువరం**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మైలారం గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన విజేతలకు ముఖ్య అతిథి ముత్యాల జగన్ రెడ్డి (వీజీ= యువ ఫౌండేషన్) చేతుల మీదుగా సర్పంచ్, పాలకవర్గ సభ్యులతో కలిసి బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి రూ.3000, రెండో బహుమతి రూ.2000, మూడో బహుమతి రూ.1000 గా ప్రకటించగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్మీ ట్రైనింగ్ పూర్తి చేసిన మైలారం గ్రామ యువకుడు గాలిపల్లి దినేష్ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలిపల్లి పోచవ్వ, ఉపసర్పంచ్ గుండా భారత లక్ష్మి, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే కుటుంబ ఓట్లు ఒకే పోలింగ్ బూత్లో ఉండాలి

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ ఓటర్ జాబితాలో ఒకే ఇంటి నెంబర్లో నమోదైన ఓట్లు వేర్వేరు పోలింగ్ బూత్లలో ఉండటంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్లో వచ్చేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, దూర ప్రాంతాల బూత్లకు వెళ్లలేక పలువురు ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని, దీని వల్ల పోలింగ్ శాతం తగ్గే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఓటర్కు బీఎల్వో ద్వారా ఓటర్ స్లిప్పులు అందించడంతో పాటు, ఎస్ఎంఎస్ ద్వారా పోలింగ్ స్టేషన్ వివరాలు పంపాలని, బూత్ల వద్ద రిసెప్షన్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఒకే కుటుంబంలోని ఓట్లు ఒకే బూత్లో వచ్చేలా చర్యలు తీసుకుని, సక్రమమైన ఓటింగ్ ప్రక్రియకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## గృహ జ్యోతి-ఫ్రీ అగ్రికల్చర్ లబ్ధిదారులకు సంక్రాంతి గ్రీటింగ్స్ విడుదల

**సూర్య, కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకాల లబ్దిదారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్ కార్డులను విడుదల చేశారు. NPDCL CMD కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు, ఈ గ్రీటింగ్ కార్డులను బుధవారం కరీంనగర్ జిల్లా ఎస్ఈ మేక రమేష్ బాబు చేతుల మీదుగా కరీంనగర్ టౌన్-3, టౌన్-5, మల్కాపూర్ ప్రాంతాల్లో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ జంపాల రాజం, ఎస్ఏఓ రాజేంద్ర ప్రసాద్, ఏఓ లక్ష్మణ్, ఏడీఈలు, ఏఈలు తదితర విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్లు, సెక్షన్లలో లబ్ధిదారులకు గ్రీటింగ్స్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## కరీంనగర్ బస్ స్టేషన్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**సూర్య, కరీంనగర్**



జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ కరీంనగర్--1 డిపోలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరీముల్లా ఖాన్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ సమయంలో సెల్ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. అలాగే ఇతర రోడ్డు వినియోగదారులను గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని, ట్రిపుల్ రైడింగ్కు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు గణేశ్, శ్రీకాంత్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎల్. మల్లేశం, కరీంనగర్--1 డిపో మేనేజర్ ఐ. విజయమాధురి, సూపర్వైజర్లు తిరుపతి, కిషన్, సెక్యూరిటీ సిబ్బంది లక్ష్మిరాజం, బస్ స్టేషన్ కంట్రోలర్లు, డ్రైవర్లు, ఇతర డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ ముందు సర్పంచ్ మేకల రోజారాణి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు అలంకరించారు. గెలుపొందిన వారికి సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో వెలసిన శ్రీ తాపాల నరసింహ స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పుష్పాలతో, దీపాలతో అందంగా అలంకరించగా,




వేద మంత్రోచ్ఛారణలు ఆలయ ప్రాంగణమంతా మార్మోగాయి. ప్రధాన అర్చకులు తిరుణగిరి వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గోదాదేవి, రంగనాథ స్వామి దివ్య మూర్తుల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణోత్సవంలో మంగళ వాయిద్యాలు, మంగళ హారతులు, అక్షింతల కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, యువకులు విశేషంగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. కల్యాణానంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, అన్నదాన కార్యక్రమం కూడా



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇలాగే భక్తుల సహకారంతో స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో సుఖశాంతులు, సమృద్ధి కలగాలని స్వామివారిని భక్తులు ప్రార్థించారు.

# మొలంగూర్‌లో వైభవంగా వీరభద్రుని బ్రహ్మోత్సవాలు

## - నేటి నుంచే ప్రారంభం

**సూర్య శంకరపట్నం:**

కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా భక్తుల నీరాజనాలు అందుకుంటున్న శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కాకతీయ, నైజాం కాలం నాటి చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ఆలయంలో ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 14, బుధవారం సంక్రాంతి పర్వదినం రోజు ప్రారంభమై, జనవరి 17వ తేది తెల్లవారుజామున ముగుస్తుందని, ఉత్సవాల్లో



భాగంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించే అగ్ని గుండాల కార్యక్రమం, స్వామివారి కళ్యాణ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. కళ్యాణం అనంతరం భక్తులందరికి భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం, ప్రసాద వితరణ చేపట్టనున్నారు. కరీంనగర్‌కు 25 కి.మీ, వరంగల్‌కు 35 కి.మీ దూరంలో ఉన్న మొలంగూర్ గ్రామానికి భక్తులు చేరుకోవడానికి వీలుగా టిజిఆర్టీసి ప్రత్యేక బస్సు సౌకర్యాలను కల్పించింది. ఆలయ ప్రధాన అర్చకులు గొల్యాల గంగాధర్ స్వామి మాట్లాడుతూ శాస్త్రోక్తంగా జరిగే ఈ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

# కరీంనగర్లో కాంగ్రెస్‌కు ఇక తిరుగులేదు

## - కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్లో బీజేపీ--బీఆర్ఎస్ ఆటలు ఇక సాగవని, రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీదే విజయం అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. బుధవారం 39వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు తంగెళ్ల విష్ణువర్ధన్‌తో పాటు పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు ఏకాదశి సందర్భంగా మార్కెట్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముగ్గులు మన సంస్కృతికి ప్రతీకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ముగ్గులు మన తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని, వాటిని మనం నిలబెట్టుకోవాలని గ్రామ సర్పంచ్ మంతెన సుమలత అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బుధవారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. గ్రామంలో అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి గౌరవ అధ్యక్షుడు సిహెచ్ జనార్ధన్ మాట్లాడుతూ... అందరిని కలుపుకొని గ్రామాభివృద్ధికి ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లవేణి అజయ్, కార్యదర్శి గణేష్, వార్డు సభ్యులు ఎడ్ల కుమార్, ఎలకపల్లి సాలయ్య, ఎడ్ల ప్రియాంక, దేవునూరి లక్ష్మీ, గుజుల శ్రీకాంత్, చింతరాజు, కంకణాల కుమారస్వామి, జూపాక కళ్యాణి, చేన్నోజు స్వరూప, సిఏలు తాటికొండ శ్రీలత, వెన్నేపల్లి సంధ్య, డింగరి భాస్కరాచార్యులు, మామిడి రమేష్, చొల్లేటి హరి కిషన్, జూపాక, కృష్ణమూర్తి,




కొండబోయిన సారయ్య, తంగళ్ళపల్లి సమ్మయ్య, కొంపెల్లి పాపిరెడ్డి, అయిలీ సంతోష్, కంకణాల సమ్మయ్య, రాములు, ముగ్గుల పోటీల విజేతలు కంకణాల అక్షయ, తాటికొండ శ్రావణి, కంకణాల సుమలత తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా గోదా రంగనాయక మహోత్సవం

### - పాల్గొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్**

స్థానిక శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ గోదా రంగయనాయక స్వామి తిరు కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ దంపతులతో కలిసి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన కల్యాణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రివర్యులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామ శివారులోని నేచర్ క్యూర్ హాస్పిటల్ వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో కరీంనగర్ రూరల్ పోలీసులు అట్టి స్థలానికి చేరుకోగా ముడుముక్కల ఆట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేయగా అట్టివారిని పోలీసులు పట్టుకున్నారు , నిందితుల వద్ద నుండి పేకాట ముక్కలు మరియు నగదు 13,700/- రూపాయలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జల్సాలకు అలవాటు పడి తమ కుటుంబ భవిష్యత్తు పాడుచేసుకోవద్దని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుడు "కళాధర్ రెడ్డి" గుండెపోటుతో మృతి

### - సెంటినరీ కాలనీ లో విషాదం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ ప్రాంతంలో గుర్తెరిగిన పేరు కదారి కళాధర్ రెడ్డి మృతితో బుధవారం విషాదం నెలకొంది. స్థానికంగా రామగిరి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గా గుర్తింపు పొందిన కళాధర్ రెడ్డి హైదరాబాద్ లో గుండె పోటు తో మృతి చెందాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం ఎంతో పోరాటం చేసి ఉద్యమ కారుడుగా పేరొందాడు. ప్రస్తుతం సింగరేణి ఫారెస్ట్ శాఖలో కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. భోగి పండుగ రోజు ఈ ప్రాంతంలో విషాదం నెలకొంది. ఆయన మృతి పట్ల స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఉద్యమకారుల సంఘం నాయకులు మిర్యాల రాజి రెడ్డి, అబ్బు కేశవ రెడ్డి, గంట వెంకటరమణారెడ్డి, నూనె రాజేశం, నాగెల్లి సాంబయ్య, మొలుమూరి శ్రీనివాస్, పోతు జ్యోతి రెడ్డి, ఆసం తిరుపతి, బత్తుల రమేష్ లు సంతాపం వెళ్లబుచ్చారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ మహా జాతర ప్రచార పోస్టర్‌ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క--సారక్క జాతరకు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించనున్న జాతరలో సమ్మక్క భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క-సారక్క సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట మోహన్, నవీన్, ఆనంద్, సాగర్, రమేష్, రాజు, లక్ష్మణ్, రవీందర్, కొండూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమె మృతి చెందిన... నయనాలు సజీవం

## - నేత్రదానం చేసిన జయలక్ష్మి





**సూర్య, హుజురాబాద్:(14,15)**

ఆమె అనారోగ్యంతో మృతి చెందిన....ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి అంగీకరించడంతో ఆమె కళ్ళు సజీవంగా ఉన్నట్లు అయ్యాయి. హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడకు చెందిన ముషం జయలక్ష్మి (60) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందింది. గత రెండు రోజుల క్రితం ఆమెకు అనారోగ్యం కలగడంతో వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో స్టంట్ వేశారు. కాగా బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆమె మృతి చెందింది. జయలక్ష్మి మృతి చెందిన బాధలో కూడా... ఆమె కుటుంబ సభ్యులు పది మందికి ఉపయోగపడాలనే ఆకాంక్షతో ఆమె నేత్రాలను దానం చేయడానికి అంగీకరించారు. సదాశివ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తిలకు సమాచారం ఇవ్వడంతో వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంకుకు తరలించారు. జయలక్ష్మి నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరి అంధులకు చూపునిచ్చేందుకు అంగీకరించిన కుటుంబ సభ్యులు భర్త జగన్, కుమారుడు కృష్ణ, కోడలు ఆమని, కుమార్తెలు అల్లుండ్లు గోలి స్వప్న సురేష్, కొక్కుల సంధ్య శ్రీకాంత్, మరిది వెంకటేశ్వర్లను సదాశివ ఫౌండేషన్ అభినందించింది.

**- పలువురు ప్రముఖుల పరామర్శ....**

హుజురాబాద్ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు ముషం జగన్ భార్య జయలక్ష్మి గుండెపోటుతో మృతి చెందడం పట్ల బుధవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఉజ్మా నూరిన్, కల్లేపల్లి రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు అంజదుల్లా ఖాన్, ఆర్కే రమేష్, ధనవర్ష రాజు, ఎండి. గఫార్ తదితరులు సందర్శించి పరామర్శించారు. ఆమె మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలి ...

## - షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ అశోక్ కుమార్.

**సూర్య రామడుగు**

పూర్వకాలం నుండి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలనిఅన్నారు. భోగి పండగ సందర్భంగా రామడుగు మండలం షానగర్ గ్రామంలోని భూలక్ష్మి చౌరస్తా వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సర్పంచ్ గునుకొండ శైలజ అశోక్ కుమార్ మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ప్రతి పండుగలో ఒక ప్రత్యేకత ఉన్నదని ముఖ్యంగా సంక్రాంతి పండుగ సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తున్న సందర్భంగా వాతావరణ మార్పులు చెందుతాయాని ఈ సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. ముఖ్యంగా రైతులకు ఆరుగాలం కష్టం చేసి



పండించిన పంట ఇంటికి చేరే సమయంలో జరుపుకొని ఈ పండగ ఇంటిల్లిపాదు కొత్త బట్టలతో భోగి మంటలు ఇంటి ముందు రంగవల్లికలతో అందంగా తీర్చిదిద్దుకొని ప్రత్యేకత సంతరించుకుంటుందని ఇలాంటి సంస్కృతిని ముందు తరాల వారికి తెలియజేయాలని సూచించారు. ముగ్గుల పోటీల వల్ల తమన్న నైపుణ్యతను వెలికి తీయవచ్చు అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు సర్పంచ్ శైలజ అశోక్ కుమారుల చేతుల మీదుగాప్రధానం చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహ బహుమతులు అందించారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైన్ల నర్సింగం, గునుకొండ అశోక్ కుమార్ ఉప సర్పంచ్ చిరుత అంజయ్య,పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ వార్డు సభ్యులు పెంటి శంకర్, కొత్త రమ్యకృష్ణ అనిల్, సైశీడ్ల తిరుపతి,పర్లపెల్లి నరేష్ నాయకులు వి రమేష్, మాదాసు ఎల్లయ్య, పి.సత్యం, పి. శ్రీనివాస్, టి. రవి, బి.శ్రీనివాస్, సైన్ల రామచంద్రం, పోలు తిరుపతి, ఎం.అజయ్, ఎ. తిరుపతి, పి.అంజనేయులు, మాడిశెట్టి రాహుల్. చింతపండు లవన్, కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాము

## - తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్

**సూర్య, తిమ్మాపూర్**

హైదరాబాద్ లో జర్నలిస్టుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు మొదలయ్యాయి. జర్నలిస్టుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో జర్నలిస్ట్ లు నిరసన వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ బస్ స్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని నినాదాలు చేశారు. అరెస్టులను ఖండిస్తూ వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.చీఎ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు చారి, సుధీర్‌లను అక్రమంగా



అరెస్ట్ చేయడాన్ని జర్నలిస్టులు వ్యతిరేకిస్తూ ప్ల కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వైఖరి ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని అన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మీడియా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయుల హక్కులను గౌరవించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు వేల్పుల రాజు, ముస్కు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్ నాగెల్లి ఆంజనేయులు, ఎండి రహిమోద్దీన్, కొంపెల్లి సతీష్, జాప నాగరాజు, గొనె విష్ణు బొమ్మిడి విజయ్, కొమ్మెర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్-2025 టార్చ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ ..

**సూర్య బోయినిపల్లి ..**

మండలకేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తేది 17-01-2025శనివారం జరిగే సీఎం కప్ టార్చ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ మాట్లాడుతూ మండలంలో టార్చ్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, మండలానికి ఇండోర్ స్టేడియం వచ్చిందని క్రీడా మైదానం కూడా అభివృద్ధి చేస్తానని, క్రీడా రంగంలో మన మండలం ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్,జిల్లా బీసీ సేల్ అధ్యక్షులు కూస రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నక్క శ్రీకాంత్ , బోయినిపల్లి స్పోర్ట్స్ విభాగం నుండి బోయిని సంతోష్,కన్నం అనిల్,శ్రీధర్,ప్రేమ్ యువత పాల్గొన్నారు.




# గునుకుల కొండాపూర్ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్‌లో శుక్రవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన పలు కీలక పనులకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో మినరల్ వాటర్ ప్లాంట్, రజక కమ్యూనిటీ హాల్, ఆరే క్షత్రియ భవనానికి కాంపౌండ్ వాల్, ముదిరాజ్ కమిటీ హాల్, పెద్దమ్మ గుడి చుట్టూ ప్రహరీ గోడ, బోరు బావులు, సీసీ రోడ్లు, ఎమ్మార్పీఎస్ భవనం, మాల కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులు, పద్మశాలి భవనం, వడ్డెర కమ్యూనిటీ హాల్, మేదరి సంఘ భవనం నిర్మాణాలతో పాటు అన్ని కుల సంఘాలకు భవనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అవసరమున్న చోట సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించాలని కోరారు.గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ, సాకలి ఐలమ్మ, సర్వే పాపన్న, స్వామి వివేకానంద విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని కూడా కేంద్ర మంత్రిని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్దూర్ మహేందర్, బట్టు సంపత్, బూట్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాటీమీద హనుమాన్ ఆలయంలో ఎడ్ల బండ్ల ఊరేగింపు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల వాటి మీద ఆంజనేయస్వామి జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా బుధవారం ఎడ్లబండ్ల ఊరేగింపు ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ ఏడాది పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడి రావాలని ఆ దేవుని దయతో రావాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎడ్లబండ్లతో రైతులు ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు, హెూమాలు నిర్వహించగా గ్రామ రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి తిరుమలయ్య, కుర్జీ ప్రదీప్, ఆలయ కమిటీ సభ్యులు అపరాజ ముత్యం రాజు, గుంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నపల్లెలో సంక్రాంతి సంబరాలు

## - ముగ్గుల పోటీల్లో మహిళల సందడి

**సూర్య, వీణవంక**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, యువతలో సామాజిక మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో వీణవంక మండలంలోని మల్లన్నపల్లె గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, రంగురంగుల ముగ్గులతో గ్రామాన్నంతా కళాత్మకంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి విశిష్టత ఉట్టిపడేలా వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన - మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... పండుగ వేళ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయడం సంతోషదాయకమని ఆమె పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండల రాజు, గట్టయ్య, ప్రశాంత్, చింతల రాజు, గాజుల సదయ్య, పోతరవేన రవి, కుమార్, కొమురయ్య, రాజ్ కుమార్, మండల శ్రీకాంత్, గగన్న తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలి

**- డైరెక్టర్(పిఅండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సింగరేణి రామగుండం-3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు పర్యటించారు. వారికి జిఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు స్వాగతం పలికారు. అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్ తో పాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా, ఆర్.జి కోల్ మైన్ మొదలగు అంశాలపై చర్చించారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తో పాటు



సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి 3వ ప్యానల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని, పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని, ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా రెండు నెలల సమయం మాత్రమే ఉందని, సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు, ప్రణాళికలను రూపొందించుకోవాలని, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సాల్వేజింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. నూతనంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన ఎస్.మధుసూదన్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజారెడ్డి, బి.టి.మురళి కృష్ణ, బి.వి.సత్య నారాయణ, ఐలయ్య, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బైరం రమేష్‌కు ఘన సన్మానం.

**-టిజిపిఏ రాష్ట్ర నాయకుల ఘన గౌరవం.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బైరం రమేష్‌కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయనను తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర నాయకులు ఘనంగా గౌరవించారు. తారుపల్లిలోని బైరం రమేష్ స్వగృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టిజిపిఏ రాష్ట్ర నాయకులు, మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల--కళాశాల బాలురు పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బైరం రమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇద్దులాపూర్ మాల సంఘం అధ్యక్షులు పనికెల ప్రదీప్, మాల సంఘం మాజీ అధ్యక్షులు కూతురు రాజేందర్, సంఘ సభ్యులు పనికెల అక్షయ్, గ్రీన్ సిటీ డైరెక్టర్ బైరం రాజు తదితరులు పాల్గొని బైరం రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమానికి అంకితభావంతో సేవలందించిన నాయకులను గౌరవించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం.

**- బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి.**

**సూర్య రామడుగు**

కరీంనగర్ పట్టణంరేకుర్తి 21 డివిజన్లో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ అభియాన్ పశ్చిమ జోన్ మండల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా సాయిని మల్లేశం హాజరై మాట్లాడుతూ బూత్ పటిష్టంగా నిర్మాణం ఉంటే మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. నేటి నుండి ఫిబ్రవరి10 వరకు బూత్ పునర్నిర్మాణం జరపాలని అన్నారు.రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల వరకు ఈకమిటీ పని చేస్తుందని అన్నారు. బూత్ లలో కమిటీమెంట్ తో పనిచేసే కార్యకర్తలను బూత్ అధ్యక్షులుగా నియమించాలని అన్నారు. కమిటీలు పూర్తయిన తర్వాత రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల బూత్ నిర్మాణ అభ్యన్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి కో కన్వీనర్ వంగల రవి గోపాల్ భేతి మహేందర్ రెడ్డి సంకిటి శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ ఎన్నం ప్రకాష్ శనగొండ వాసు గోదారి నరేష్ విష్ణు ప్రసాద్ రావు గ్యానగొండ రమేష్ పింగిలి ప్రతాపరెడ్డి నాంపల్లి శంకర్ గంట నరసింహారెడ్డి రమేష్ బండ రాకేష్ అన్నాజీ వినీత్ రమేష్ చంద్ర లక్ష్మణ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## అమృతలాల్ శుక్ల ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**సూర్య సిరిసిల్ల టౌన్**

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సిరిసిల్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ అమృతలాల్ శుక్ల 35వ వర్ధంతిని పురస్కరించుకొని సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమృతలాల్ శుక్ల తనయుడు శాంతి ప్రకాష్ శుక్ల మనుమడు స్వాదిక్ కుమార్ శుక్ల హాజరై వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు ఎదురెడ్డి పోరాడిన గొప్ప నాయకుడు కామ్రేడ్ అమృతలాల్ శుక్లా అని కొనియాడారు.సిరిసిల్ల ప్రాంత ఎమ్మెల్యేగా పీడిత వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనియన్నారు.శుక్ల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ జిల్లా కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్,పార్టీ నాయకులు రాపెల్లి రమేష్,రామంచ అశోక్,నక్క దేవదాస్,సిరిమల్ల సత్యం,ఎలిగేటి రాజశేఖర్,ఈసంపెల్లి రాజెల్లయ్య,దాసరి రూప, ఎలిగేటి శ్రీనివాస్,కోల శ్రీనివాస్,జిందం కమలాకర్, బెజుగం సురేష్,బాస శ్రీధర్,బింగి సంపత్,గడ్డం రాజశేఖర్,పత్తిపాక శ్రీనివాస్,సందుపట్ల పోచమల్లు,గోవర్ధన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## 262 మంది నూతన సర్పంచ్ లకు...శిక్షణ తరగతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో 262 మంది సర్పంచులు ఎన్నికయ్యారు. వీరికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిపిఓ వీరబుచ్చయ్య నిర్ణయించారు. ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మొదటి విడత శిక్షణ తరగతులు పెద్దపల్లి లోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల(పెద్ద కల్వల)లోని నిర్వహిస్తున్నారు. కమాన్ పూర్(9 మంది సర్పంచ్లు), పెద్దపల్లి(30), సుల్తానాబాద్(27), ఓదెల(22), పాలకుర్తి(16), శ్రీరాంపూర్(24) సర్పంచ్ లకు శిక్షణ ఇస్తారు. ఇక రెండో విడత ఫిబ్రవరి 04వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ధర్మారం(29), మంథని(35), అంతర్గం(15), ఎలిగేడు(12), జూలపల్లి(13), రామగిరి(15), ముత్తారం(15) సర్పంచ్ లకు శిక్షణ ఇస్తారు. ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు శిక్షణ ఇస్తారు. ఆశ్రమ నివాస (రెసిడెన్షియల్ మోడ్) పద్ధతిలో జరిగే ఈ కార్యక్రమంకు సర్పంచ్ లు వెంట సామాగ్రి, దుస్తులు తీసుకొని రావాల్సిందిగా కోరారు.

## విద్యుత్ వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం బట్టి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీఠం వేసిందని, అదే విధంగా గృహ వ్యవసాయ సంబంధించిన విద్యుత్తుకు ఉచిత విద్యుత్ అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని రైతులకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిని మంథని ఏడిఈ వంగల వెంకట నారాయణ,రామగిరి ఎఈ మహేందర్ రెడ్డి ప్రతి రైతుకు , గృహ జ్యోతి వినియోగదారునికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతి రైతుకు వినియోగదారులకు ఆయన స్వయంగా శుభాకాంక్షలు పత్రాన్ని ప్రతి రైతుకు అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా కలవచర్ల సర్పంచ్ రేండ్ల శారద ద్వారా రైతు రేండ్ల కుమారస్వామికి అందించడం జరిగింది. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పంచాయతీ సిబ్బందికి వార్డు సభ్యుల చేయూత

**సూర్య జూలపల్లి**



మండల కేంద్ర గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది,కారోబారుకు వార్డు సభ్యులు మామిడిశెట్టి శ్రీనివాస్,మల్లెత్తుల నర్సయ్య,మహమ్మద్ అంకూస్ ముగ్గురు కలిసి నిత్యవసర సరుకుల కానుకను బుధవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో అందించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మొత్తం12 మంది సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యవసర వస్తువులు అందించడం అభినందనీయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కోడూరి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మల్లెత్తుల కనకయ్య, పొలగాని సతీష్,తాటిపెల్లి శ్రీనివాస్,సాక్షర భారత్ మాజీ కోఆర్డినేటర్ మారం వెంకటరమణ,మద్దపల్లి శ్రీనివాస్,కారోబార్ పురుషోత్తం,పంచాయతీ సిబ్బంది ఆసంపల్లి బాణాయ్య,మానుమండ్ల నర్సింగం, అంజయ్య,ప్రశాంత్,లచ్చయ్య,హనుమంతు,కనకయ్య, నాగయ్య పాల్గొన్నారు.

## కబడ్డి పోరులో నిమ్మనపల్లి జట్టు ఘనవిజయం...

**- బహుమతులు అందజేసిన సర్పంచులు..**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండల పరిధిలో జరుగుతున్న కబడ్డి ఫైనల్ పోరులో నిమ్మనపల్లి జట్టు ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవారం బోంపల్లి జట్టుతో తలపడ్డ నిమ్మనపల్లి టీం అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థి జట్టు పై గెలుపొందింది. విజేతగా నిలిచిన నిమ్మనపల్లి జట్టుకు గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్, నిట్టూరు సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ బహుమతులు అందించారు. విజేత జట్టుకు రూ. 5వేలు, రన్నరపుకు రూ. 2వేల5వందలు అందించారు. వీటితో పాటు నిమ్మనపల్లి జట్టుకు రూ.వెయ్యి నూటపదహారును ఇరువురు సర్పంచులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి సర్పంచ్ దాడి మౌనిక , ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలి ...

**- మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి ఉప సర్పంచ్ ఎదులా పురం రాజు**

**సూర్య మల్యాల**



పూర్వకాలం నుండి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని సర్పంచ్ సంకుర్తి తిరుపతి ఉప సర్పంచ్ ఎదులాపురం రాజుఅన్నారు. భోగి పండగ సందర్భంగా మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలోని బుధవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సర్పంచ్ తిరుపతి ఉప సర్పంచ్ ఎదులాపురం రాజు మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ప్రతి పండుగలో ఒక ప్రత్యేకత ఉన్నదని ముఖ్యంగా సంక్రాంతి పండుగ సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తున్న సందర్భంగా వాతావరణ మార్పులు చెందుతాయాని ఈ సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. ముఖ్యంగా రైతులకు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట ఇంటికి చేరే సమయంలో జరుపుకొని ఈ పండగ ఇంటిల్లిపాదు కొత్త బట్టలతో భోగి మంటలు ఇంటి ముందు రంగవల్లికలతో అందంగా తీర్చిదిద్దుకొని ప్రత్యేకత సంతరించుకుంటుందని ఇలాంటి సంస్కృతిని ముందు తరాల వారికి తెలియజేయాలని సూచించారు. ముగ్గుల పోటీల వల్ల తమన్న నైపుణ్యతను వెలికి తీయవచ్చు అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికిబహుమతులు అందించారు..ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# పదోన్నతి పొందిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కు సన్మానం

**- ఏఈఎస్. ఏంపి ఆర్ చెంద్రశేఖర్ ను శాలువాలతో సన్మాంచిన నర్మాల గ్రామ యువకులు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఏంపి ఆర్ చంద్రశేఖర్ ఎక్సైజ్ సీఐ నుండి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ గా ఇటీవ పదోన్నతి పొందడంతో గ్రామానికి చెందిన పలువురు యువకులు పుష్పగుచ్చం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్మాల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు యువకులు పంపరి మహేష్ బొంగు మల్లేశం యాదవ్ దాసరి చెంద్రం తదితరులు పాల్గొన్నారు.

**- నర్మాల పూర్వ విద్యార్థుల సన్మానం**

నర్మాల గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ గా పదోన్నతి పొందిన ఏంపి ఆర్ చెంద్రశేఖర్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రత్నాకర్ రాజు స్వామి నవీన్ మహేందర్ నర్సింలు మధు ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ లో క్రికెట్ పోటీలు ప్రారంభం..

**- గ్రామపంచాయతీ వర్సెస్ పోలీస్ టీం...**

**- పోలీస్ టీం విన్నర్...- జిపి టీం రన్నరప్...**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ ద్యావఅనంతరెడ్డి పాలకవర్గం ఆధ్వర్యంలో గాయత్రి కాల్వ పక్కన ఉన్న హెలిప్యాడ్ గ్రౌండ్లో క్రికెట్ పోటీలను బుధవారం రామడుగు సబ్ ఇన్స్పెక్టర్ కే రాజు సర్పంచ్ అనంతరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీపూర్ పాలకవర్గానికి రామడుగు పోలీస్ టీములు తలపడ్డాయి. రామడుగు ఎస్ఐ కె.రాజు టీం విన్నర్ సర్పంచ్ ద్యావ అనంతరెడ్డి టీం రన్నరప్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో రామడుగు ఎస్సై కె రాజు సర్పంచ్ ద్యావ అనంతరెడ్డి ఉపసర్పంచ్ రవళి-వెంకటేష్ పాలకవర్గ సభ్యులు వార్డు మెంబర్ల సంఘంజిల్లా అధ్యక్షులు కల్లేపల్లి తిరుపతి గ్రామ పోలీస్ అధికారి సల్మాన్ చిలుముల ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ ముచ్చంతల నరేందర్ రెడ్డి మిర్యాల తిరుపతి, దాసరి మల్లేశ్, ఒడ్నాల శ్రీధర్ లక్ష్మీపూర్ క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య, హుజూరాబాద్.**



రోడ్డు భద్రత మాసోత్సవాల అను పురస్కరించుకొని రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఈ సందర్భంగా మహిళలు అందమైన ముగ్గులు వేశారు. భోగి మంటలు హరిదాసు వేషదారులతో సంక్రాంతి పండుగ వాతావరణం కల్పించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో విజేతలైన మహిళలకు బాలికలకు బహుమతులను అందజేశారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని రోడ్డుకు ఎడమవైపున నడవాలని ఇవి పిల్లలకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హెూంగార్డ్ బుర్ర సురేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు శేఖర్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలానికి చెందిన చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మల్యాల శేఖర్ గౌడ్ ను స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్య గౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం వెంకన్న గౌడ్ ,వెంగలి రాజా గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, స్థానిక ఏడవ వార్డు మెంబర్ పంజా సాయిరాం గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కమ్మగోని అనిల్ గౌడ్,మల్యాల నరేష్ గౌడ్,బుర్ర సత్యం గౌడ్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, పల్లె అనుదీప్ గౌడ్, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పతంగుల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాష్ట్ర సమితి పిలుపుమేరకు సిరిసిల్లలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించగా బుధవారం రోజున యువకులకు పతంగుల పోటీలు నిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆదేశాల మేరకు సిరిసిల్లలో రెండు రోజులుగా మహిళలకు వాడవాడల రంగవల్లుల పోటీలు నిర్వహిస్తుండగా యువకులకు పతంగుల పోటీలు నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు పతంగుల పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలు స్థానిక బతుకమ్మ ఘాటు వద్ద జరుగగా యువత ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,ప్రధాన కార్యదర్శి మ్యాన రవి,ఉపాధ్యక్షుడు ఎండి సత్తార్,జిల్లా ఉపాధ్యక్షుడు కుంభాల మల్లారెడ్డి,సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,సెస్ డైరెక్టర్ దారుణం లక్ష్మీనారాయణ,మాజీ కౌన్సిలర్ దారుణం అరుణ,దార్ల సందీప్,రాపేల్లి దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**



తెలంగాణ పల్లెల్లో ప్రజలు ఆనందోత్సాహల మధ్య జరుపుకునే భోగి పండుగ వేడుకలు బుధవారం హుజరాబాద్ లో ఘనంగా జరిగాయి. భోగి పండుగను పురస్కరించుకొని మహిళలు తమ ఇంటి ముందు అలుకు చల్లి అందమైన ముగ్గులను వేసి వాటిని రంగురంగులతో నింపారు. మహిళలు వేసిన అందమైన ముగ్గులతో ప్రతీ ఇంటిముందు పండగ వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం మహిళలు తమ ఇళ్లలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాన్ని చక్కగా చూడాలని వేడుకున్నారు. సాయంత్రం మహిళలు ఒకరి ఇంటికి ఒకరు వెళ్లి తాము నోముకున్న వాటిని ఇంటికి వచ్చిన ముత్తైదువలకు, బాలికలకు కాళ్లకు పసుపు రాసి యువతులకు తీపి తిని తీయగా మాట్లాడు అని పంచదార కలిపిన నువ్వులు పెట్టారు. దేవాలయాల వద్ద భోగి పండుగ రోజున ప్రత్యేక పూజలు చేసుకున్నారు.

## సుందిళ్ల దేవస్థాన డైరెక్టర్ ను సన్మానించిన పెరిక సంఘం నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన పురిగిరి క్షత్రియ పెరిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆర్జీ-3 ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ నరేడ్ల శ్రీనివాసరావు ఇటీవల సుందిళ్ల లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి డైరెక్టర్ గా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో పురిగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకులు, టౌన్ అధ్యక్షుడు ఉగ్గే కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాజకీయంగా ఎదగాలని తోటి నాయకులు ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, ఉపాధ్యక్షులు దుండే రాజేందర్, మార్త సతీష్, నాయకులు బుద్దే ఉదయ్, కొట్టే భీమయ్య, చింతం మహేందర్, బుద్దే సదానందం, దురిశెట్టి మొగిలి, సందెల కుమారస్వామి, శ్రీరాముల రవీందర్, దుమ్మటి కిరణ్ కుమార్, చింతం కిరణ్ కుమార్, ఉగ్గే కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న యువత

**సూర్య సిరిసిల్ల టౌన్**

సంక్రాంతి వేళ సిరిసిల్ల పట్టణంలో యువత సందడి చేస్తున్నారు. అందులో భాగంగా సిరిసిల్ల పట్టణం శాంతినగర్ లో శాంతినగర్ యూత్ క్రికెట్ పోటీలు యువకుల కోసం క్రికెట్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీల్లో ప్రధానంగా ఐదు జట్లు పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీపడ్డాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో కార్తీక్ జట్టు ప్రథమ,ప్రసాద్ జట్టు ద్వితీయ విజేతలుగా నిలవడం జరిగింది. ఇట్టి విజేతలకు దుమాల శ్రీకాంత్ నగదు పురస్కారంతో బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, ఐక్యత,ఆనందానికి ప్రతీక అని యువత క్రీడల వైపు మళ్లడం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో యువతను ప్రోత్సహించే కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

## గోదాదేవి కళ్యాణం లో పాల్గొన్న జిఎం సుంకర మధుసూదన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో 700 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం కలవచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, పాలకమండలి మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. గోదాదేవి కళ్యాణానికి కల్వచర్లలోని భక్తజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-3 జిఎం సుంకర మధుసూదన్, మంథని సీఐ రాజు, రామగిరి ఎస్సై శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. కళ్యాణం అనంతరం నృత్య కళాకారులతో నృత్య ప్రదర్శన జరిపించారు కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి గోదాదేవి కళ్యాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కలవచర్ల గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు మరియు కలవచర్ల ప్రజలందరికీ పేరుపేరున ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మకరజ్యోతి దర్శనం

**సూర్య జమ్మికుంట**



అపర శబరిమల గా పేరు గాంచిన జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం మకర సంక్రాంతి సందర్భంగా మకర జ్యోతి దర్శనాన్ని నిర్వహించారు శబరిమలలో అయ్యప్ప స్వామి సన్నిధానంలో దర్శనమిచ్చే మకర జ్యోతి రూపంలో జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలోని వృక్షాల నడుమ మకర జ్యోతి దర్శనాన్ని భక్తులకు కల్పించారు అనంతరం స్వామి వారి దివ్య పడిపూజను ఘనంగా నిర్వహించారు వందలాదిమంది భక్తులు స్వామివారికి పల్లకి సేవ జరపారు అనంతరం పవళింపు సేవను నిర్వహించారు అయ్యప్ప స్వామి మాలదారులతోపాటు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు జయేందర్ స్వామి మామిడాల మనోహర్ రాజేంద్రప్రసాద్ జగదీశ్వర్ వీర్రాజు ప్రతాపరెడ్డి ఒగ్గు రమేష్ ప్రకాష్ రెడ్డి బొంగోని సదానందం రావుల శ్రీనివాస్ ఎదులాపురం శ్రీనివాస్ మురళి తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు క్యాలెండర్ ఆవిష్కరించిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో బుధవారం మున్నూరు కాపు క్యాలెండర్ ను ఆర్జీ-3 జిఎం సుంకర మధుసూదన్ రావు ఆవిష్కరించారు. ఓసీపీ-2 ఉద్యోగుల మున్నూరు కాపు సంఘం తయారుచేసిన ఈ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దేవ శ్రీనివాస్, సాగర్, అది అశోక్, రాసమల్ల శ్రీనివాస్, ఏలువాక వెంకటేష్, ప్రభాకర్, పెద్దపల్లి శ్రీనివాస్, భాస్కర్, కొమ్ము వేణు, సతీష్, చిప్ప సదన్, ముప్పిడి శంకర్, కస్తూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంగవల్లుల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

మహిళలు అత్యంత ఉత్సాహంగా జరుపుకునే సంక్రాంతి వేడుకల్ని సిరిసిల్లలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి పలుచోట్ల మహిళల కోసం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు చిన్న బోనాల లో తాజా మాజీ కౌన్సిలర్ బోల్గశీ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సంవత్సరం తన సొంత ఖర్చులతో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 78 మంది మహిళలు, చిన్నారులు పాల్గొని ఉత్సాహంగా ముగ్గులు వేశారు. పోటీలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి రైస్ కుక్కర్,రెండవ బహుమతి ఇడ్లి పాత్ర,మూడవ ప్రెషర్ కుక్కర్, బహుమతులతో పాటు,ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళలకు చిరు కానుక ఇవ్వడం జరిగింది. ఇట్టి బహుమతులను గ్రామ పెద్దల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే ఆటపాటలకు,పాడి పంటలకు నిలయం. వాటిలో ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని కోరారు. మరోవైపు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల బల్దియాలోని 22వ వార్డులో మహిళలకు ప్రముఖ జానపద గాయకుడు నక్కా శ్రీకాంత్ ఆధ్వర్యంలో రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. మహిళలు అత్యంత ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి ఆహుతులను అలరించారు. విజేతలకు నక్క శ్రీకాంత్ చేతుల మీదుగా బహుమతులను అందించారు.

## నిరాశలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ ఈ ఏడాదికి నియామకం కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరాశలో ఉన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినం సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. వేడుకల సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు భక్తిశ్రద్ధలతో తిప్పడం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకోవడం కొన్ని సంవత్సరాల నుంచి సాంప్రదాయంగా వస్తుంది. ఈ వేడుకల కోసం హనుమాన్ దేవాలయం కమిటీకి చైర్మన్, ఎంతమంది డైరెక్టర్లను దేవాదాయశాఖ నియమిస్తుంది. గత ఏడాది హనుమాన్ దేవాలయ చైర్మన్ గా కొలిపాక శంకర్ డైరెక్టర్లుగా బల్లు పున్నశీ చందర్, భూసారపు శంకర్ నాగరాజు నరేష్ , మధులత, రాజేందర్ లు నియమితులయ్యారు. కాగా 2026 సంవత్సరం కోసం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు సైతం పాత కమిటీ నే తిరిగి నియామకం చేయాలని దేవాదాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసినప్పటికీ ఎందుకో బుధవారం వరకు ఉత్తర్వులు రాలేదు. దీంతో ఈ ఏడాదికి ఆంజనేయస్వామి దేవాలయానికి ఉత్సవ కమిటీ లేకుండానే ప్రభుత్వ అధికారులతోనే నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవ కమిటీ ప్రకటన రాకపోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో నిరాశ నెలకొంది.

## విద్యుత్ వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం బట్టి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీఠం వేసిందని, అదే విధంగా గృహ వ్యవసాయ సంబంధించిన విద్యుత్తుకు ఉచిత విద్యుత్ అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని రైతులకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిని మంథని ఏడిఈ వంగల వెంకట నారాయణ,రామగిరి ఎఈ మహేందర్ రెడ్డి ప్రతి రైతుకు , గృహ జ్యోతి వినియోగదారునికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతి రైతుకు వినియోగదారులకు ఆయన స్వయంగా శుభాకాంక్షలు పత్రాన్ని ప్రతి రైతుకు అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా కలవచర్ల సర్పంచ్ రేండ్ల శారద ద్వారా రైతు రేండ్ల కుమారస్వామికి అందించడం జరిగింది. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పంచాయతీ సిబ్బందికి వార్డు సభ్యుల చేయూత

**సూర్య జూలపల్లి**

మండల కేంద్ర గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది,కారోబారుకు వార్డు సభ్యులు మామిడిశెట్టి శ్రీనివాస్,మల్లెత్తుల నర్సయ్య,మహమ్మద్ అంకూస్ ముగ్గురు కలిసి నిత్యవసర సరుకుల కానుకను బుధవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో అందించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మొత్తం12 మంది సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యవసర వస్తువులు అందించడం అభినందనీయ మని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కోడూరి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మల్లెత్తుల కనకయ్య, పొలగాని సతీష్,తాటిపెల్లి శ్రీనివాస్,సాక్షర భారత్ మాజీ కోఆర్డినేటర్ మారం వెంకటరమణ,మడ్లపల్లి శ్రీనివాస్,కారోబార్ పురు షోత్తం,పంచాయతీ సిబ్బంది ఆసంపల్లి బాణాయ్య,మానుమండ్ల నర్సింగం, అంజయ్య,ప్రశాంత్,లచ్చయ్య,హనుమంతు,కనకయ్య, నాగయ్య పాల్గొన్నారు.

## కబడ్డి పోరులో నిమ్మనపల్లి జట్టు ఘనవిజయం...

**- బహుమతులు అందజేసిన సర్పంచులు..**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండల పరిధిలో జరుగుతున్న కబడ్డి ఫైనల్ పోరులో నిమ్మనపల్లి జట్టు ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవారం బోంపల్లి జట్టుతో తలపడ్డ నిమ్మనపల్లి టీం అద్భుత మైన ఆటతీరుతో ప్రత్యర్థి జట్టు పై గెలుపొందింది.

## గునుకుల కొండాపూర్ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**సూర్య గన్నేరువరం**

కరీంనగర్‌లో శుక్రవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన పలు కీలక పనులకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో మినరల్ వాటర్ ప్లాంట్, రజక కమ్యూనిటీ హాల్, ఆరే క్షత్రియ భవనానికి కాంపౌండ్ వాల్, ముదిరాజ్ కమిటీ హాల్, పెద్దమ్మ గుడి చుట్టూ ప్రహరీ గోడ, బోరు బావులు, సీసీ రోడ్లు, ఎమ్మార్పీ ఎస్ భవనం, మాల కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులు, పద్మశాలి భవనం, వడ్డెర కమ్యూనిటీ హాల్, మేదరి సంఘ భవనం నిర్మాణాలతో పాటు అన్ని కుల సంఘాలకు భవనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అవసరమున్న చోట సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించాలని కోరారు. గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ, సాకలి ఐలమ్మ, సర్వే పాపన్న, స్వామి వివేకానంద విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని కూడా కేంద్ర మంత్రిని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దూర్ మహేందర్, బట్టు సంపత్, బూట్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాటీమీద హనుమాన్ ఆలయంలో ఎడ్ల బండ్ల ఊరేగింపు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల వాటి మీద ఆంజనేయస్వామి జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా బుధవారం ఎడ్లబండ్ల ఊరేగింపు ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ ఏడాది పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడి రావాలని ఆ దేవుని దయతో రావాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎడ్లబండ్లతో రైతులు ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు, హెూమాలు నిర్వహించగా గ్రామ రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి తిరుమలయ్య, కుర్జి ప్రదీప్, ఆలయ కమిటీ సభ్యులు అపరాజ ముత్యం రాజు, గుంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లెలో సంక్రాంతి సంబరాలు

**- ముగ్గుల పోటీల్లో మహిళల సందడి**

**సూర్య, వీణవంక**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, యువతలో సామాజిక మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో వీణవంక మండలంలోని మల్లన్నపల్లె గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, రంగురంగుల ముగ్గులతో గ్రామాన్నంతా కళాత్మకంగా తీర్చిదిద్దారు. సంక్రాంతి విశిష్టత ఉట్టిపడేలా వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన – మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... పండుగ వేళ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయడం సంతోషదాయకమని ఆమె పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండల రాజు, గట్టయ్య, ప్రశాంత్, చింతల రాజు, గాజుల సదయ్య, పోతరవేన రవి, కుమార్, కొమురయ్య, రాజ్ కుమార్, మండల శ్రీకాంత్, గగన్న తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, చిన్నారులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి"లో ఘనంగా "కాటిరేవుల" పండుగ...

**- సర్పంచ్ చీకట్ల లత ఆంజనేయులు.**

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో భోగి పండుగను పురస్కరించుకొని గ్రామంలో కాటిరేవుల పండుగను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చీకట్ల లత ఆంజనేయులు హాజరై అనంతరం కొబ్బరికాయలు కొట్టి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీకట్ల లత ఆంజనేయులు మాట్లాడుతూ పురాతనం నుండి జరుపుకునే కాటిరేవుల పండుగను గ్రామంలో పశువులను పశువుల కాపరి ఒకచోట గ్రామ పొలిమేరల సరిహద్దులలో చర్చి పశువుల గుంపు చుట్టు పొలి చేస్తున్నారని అన్నారు.. దీనివల్ల గ్రామంలో పశువులు ఆరోగ్యకరంగా ఉండాలని ఈ ఆచారం అనాది నుండి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ కందుల వినోద్ వార్డు సభ్యులు అన్ని కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అపర భద్రాద్రిలో ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీ గోదా రంగనాథ స్వామి (ఆండాల్) కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి కన్నుల పండుగగా కళ్యాణాన్ని జరిపించారు. స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించడానికి వచ్చే భక్తులకు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ లు అన్ని ఏర్పాట్లను చేశారు. కళ్యాణాంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మిత్రుని జయంతి వేడుకలు నిర్వహించిన ప్రాణ స్నేహితుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ లో మల్యాల రాజేష్ ఆధ్వర్యంలో తన ప్రాణ స్నేహితుడు పుప్పాల తిరుపతి జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ తన దివంగత బాల్య మిత్రుని జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, తను అందించిన మార్గదర్శకత్వాన్ని కొనసాగిస్తున్న మల్యాల రాజేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ,ఉప సర్పంచ్ సోహైల్, కోలేటి మారుతి, ఇనగంటి భాస్కర్ రావు, మల్యాల తిరుపతి, బొంపెల్లి రాజయ్య, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, మచ్చగిరి రాము, దాసరి గట్టయ్య, ఇనగంటి ప్రభాకర్ రావు,ఇక్బాల్, పోతుల కుమార్, నగునూరి నర్సయ్య, మల్లారపు అరుణ్, మల్యాల చిన్న తిరుపతి, మల్యాల మహేష్, మెడగోని విజయ్, ముస్తాక్, కుక్క రవి, కుక్క చంద్రమౌళి, కుక్క సతీష్, చాట్ల రాయమల్లు, కోలేటి శివ, జంగపెల్లి శ్రీనివాస్, మల్యాల శేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో మహిళా శక్తి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా శాంతినగర్‌లో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు పోకల భవాని ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ,కోకో,వీల్ చైర్ తో పాటు పలు రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతితో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని గుర్తు చేస్తాయని మహిళలు క్రీడల్లో ముందుకు రావడశీ ఆనందదాయకమని అన్నారు. మహిళా మోర్చా నాయకురాలు పోకల భవాని మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యమని కబడ్డీ వంటి క్రీడల ద్వారా మహిళలకు శక్తి, ఐక్యత,నాయకత్వ గుణాలు పెరుగుతాయని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి చక్రస్నానం

**సూర్య కోరుట్ల**



కన్నుల పండుగగా వేదోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీవారి చక్రస్నానం వేడుకల్లో వేలాది మందికి పైగా భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కోరుట్ల పట్టణ అతి పురాతన దేవాలయాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమొకటి ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్ పల్లి గ్రామ గోదావరి నది తీరంలో శ్రీవారికి చక్రస్నాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం చక్రస్నాన వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అత్యధికంగా కోరుట్ల నియోజకవర్గంకు నిధులు కేటాయించేలా కృషి చేస్తారని తెలిపారు. అలాగే ఆ స్వామి వారి కృపా కటాక్షలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో కూడా అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అనాదిగా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తుంటామన్నారు. ఇందులో భాగంగా శ్రీ గోదారంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటామని ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కోరుట్ల పట్టణం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్ పల్లి గ్రామ సమీపంలోనూ గోదావరి నదిలో శ్రీవారి సుదర్శన చక్రానికి చక్రస్నానం నిర్వహించడం మానవాహితీగా వస్తుందన్నారు. ఈ ఆనవాయితీలో భాగంగానే ఈ సంవత్సరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, కోరుట్ల పట్టణ గ్రామ ప్రజలతో పాటు కొత్తధామ్ రాజ్ పల్లి గ్రామ ప్రజలు భక్తులు మహిళలు ఆండాళ్ గోస్టి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు స్పీడ్ పోస్టు ఉద్యమం

## - టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని, పాత పెన్షన్ పథకం పునరుద్ధరణకు పీ.ఎఫ్. ఆర్.డి.ఏ.చట్టం రద్దు చేయాలని కేంద్రప్రభుత్వంను కోరుతూ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌లకు స్పీడ్ పోస్టుల ద్వారా వినతిపత్రాలు పంపు తున్నామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా, డివిజన్, మండలాల టీ పెన్షన్ సంఘాల ప్రతినిధులు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన సమావేశమయ్యారు. అనంతరం 2026-2027 కేంద్ర బడ్జెట్ 2026 ఫిబ్రవరి 1 ఆదివారం పార్లమెంట్ లో ప్రవేశ పెడుతున్న దృష్ట్యా పెన్షనర్లకి ప్రభుత్వం ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాలు రాసి ప్రధాన పోస్టు అఫీసుకు వెళ్ళి స్పీడ్ పోస్టుద్వారా వినతిపత్రాలు పంపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు,వెల్మల ప్రకాష్ రావు, ఎమ్.డి యాకూబ్, సంయుక్త కార్యదర్శులు నాయిని సంజీవ రావు,ఎమ్.డి. ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, కట్ట గంగాధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే.సత్యనారాయణ, బొబ్బటి కరుణ,విజయలక్ష్మి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు కే.మురళి,ధర్మపురి అధ్యక్షుడు కే.గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎమ్.డి.యాకోబు, కార్యదర్శి వీరారెడ్డి, రాయికల్ అధ్యక్షుడు ఏ. రాములు జిల్లా,డివిజన్,మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం

**సూర్య కరీంనగర్**



స్థానిక 42వ డివిజన్ పరిధిలోని వావిలాలపల్లి రామాలయంలో శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం భక్తి వైభవాలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీమాన్ కె. వరప్రసదాచార్యులు, ప్రధాన అర్చకులు శ్రీ చరణ్ ఆధ్వర్యంలో కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. గోదా రంగనాథుల కల్యాణం వల్ల భక్తులపై స్వామి కృపాకటాక్షాలు ఉండి, పీడా దోషాలు తొలగి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని ప్రధాన పూజారి తెలిపారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్ రావు మాట్లాడుతూ, గత 29 ఏళ్లుగా ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం గోదా రంగనాథుల కల్యాణాన్ని వైభవంగా జరుపుతున్నామని తెలిపారు. కల్యాణానికి సుమారు వెయ్యి మంది భక్తులు హాజరై స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఖీూ బాలమణి హాజరై స్వామి ఆశీర్వచనం పొందారు. ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బోగి వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ సభ్యులు భోగి మంటలు వెలిగించి ఆహ్లాదంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చింత శివకుమార్,చౌడారపు లక్ష్మీనారాయణ,గరిపెల్లి శ్రీనివాస్, వెంకట రమణ, అర్జున్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోసంగి యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సూర్య,రాయికల్**

సంక్రాంతి పండుగ సందర్భంగా పోచమ్మ వాడ గోసంగి యువజన సంఘం రాయికల్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోసంగి కుల రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి,సంఘ అధ్యక్షులు కలమడుగు పెద్ద నర్సయ్య అల్లే పురుషోత్తం లు, మాట్లాడుతూ ముగ్గులు వేయడం అంటే నేలను అలంకరించడం తో పాటు మన ఇంటి ఆచారాలను సంప్రదాయాలను గౌరవించడం అని, అదేవిధంగా ఇంటి ముగింట వేసిన ముగ్గు ఇంటికి కొత్త కళ తెస్తుందన్నారు.ఈ సందర్భంగా న్యాయ నిర్ణయతలుగా వేల్పుల గంగరాజం, కడకుంట్ల అభయ రాజ్ చెంగలి మహేష్ ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన మహిళలకు,పిల్లలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాజా మాజీ 4 వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి బహుమతులు అందజేశారు.ఇట్టి పోటిల్లో సీనియర్ విభాగంలో మొదటి బహుమతి,కలమడుగు సునీత బహుమతి రెండవ బహుమతి,కలమడుగు ప్రియాంక,జూనియర్ విభాగంలో మామిడిపల్లి మానస,కలమడుగు వినిత బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షులు సొరపాక గంగవ్వ,కలమడుగు బాలామణి,గోసంగి యువజన సంఘం సభ్యులు కలమడుగు నారాయణ, సోరుపాక రవీందర్, కేతం గంగరాజం,కలమడుగు భూమేష్, సొరపాక శివరామకృష్ణ,కలమడుగు రమేష్, సిర్ర ప్రణయ్ కుమార్ కలమడుగు రాజశేఖర్,మల్యాల రాజు,కలమడుగు రాజం,అల్లే బీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరీకి వినతి పత్రం అందించిన మాల సంఘం నాయకులు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గుల్లకోటలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ ప్రోత్సాహంతో మాల సంక్షేమ సంఘం సభ్యుల సమక్షం లో రెండవ వార్డు సభ్యులు చేనేల్లి వేణు,అలాగే మరో వార్డు సభ్యులు గౌరీ చంద్రమౌళి సమన్వయంలో అసంపూర్తిగా ఉన్న మాల సంక్షేమ సంఘ భవనానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు, దీనికి సానుకూలంగా స్పందించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ వారం రోజుల్లో అసంపూర్తిగా ఉన్న మాల సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇప్పించే విధంగా ఏర్పాటు చేస్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు మాల సంక్షేమ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,మాల సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ప్రదర్శన

**సూర్య, గొల్లపల్లి**



జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం మాణిక్యాపురానికి చెం దిన ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ పురస్కార గ్రహీత డాక్టర్ ఒగ్గు రవి నెత్రుత్వంలో ఈ నెల26న ఢిల్లీ పరేడ్లో ప్రదర్శన ఇవ్వనుంది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి 30 మందికి ఆహ్వానం అందింది. ఈనెల 8న ఢిల్లీ వెళ్లి అక్కడే 25 వరకు రిహార్సల్స్ చేసి 26న ఢిల్లీ కర్త వ్యపద్ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర వేడుకల్లో ప్రదర్శన ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతంలో మొదలైన వీరి ఒగ్గుడోలు విన్యాసం తొలిసారి ఢిల్లీ పరేడ్లో ఆకట్టుకోనుంది. ఈ 30 మందిని 6 జిల్లాల నుండి ది బెస్ట్ కళాకారులలో జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆత్మకూర్ గ్రామం నుండి ధీకొండ రాజశేఖర్, డి.రాజమల్లు, ఏ.రాజు,డి.రాము, ఏ.అరవింద్ లు ఎంపిక కావడం జరిగింది.

## ప్రజా సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష

### - అర్ధరాత్రి దీక్ష భగ్నంచేసిన పోలీసులు

**సూర్య,ఇల్లంతకుంట**

మండల ప్రజా సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కోరుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారం లోకి వచ్చి రెండేళ్లు దాటిన మండల సమస్యలు పట్టించుకోకపోవడంతో నిరసిస్తూ, పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇల్లంతకుంట లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. దీక్ష కొనసాగుతున్న సందర్భంలో మంగళవారం అర్ధరాత్రి ఇల్లంతకుంట పోలీసులు అరెస్ట్ దీక్షను బగ్నం చేయడం సరైంది కాదని సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ అన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆరోపించారు. ఇల్లంతకుంట మండలంలో ఎక్కడ పర్యటించిన అడ్డుకుంటామని హెచ్చరిశీచారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులను,యువకులను,విద్యార్థులను, ప్రజలందరిని కలుపుకొని రానున్న రోజుల్లో సమస్యల సాదనే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసి ప్రకటించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామంలోని బస్టాండ్‌లో ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి మంటల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ హాజరై కాగడ తో భోగీ మంటలు ప్రారంభించడం జరిగింది. భోగి మంటలతో పాటు పాత వస్తువులనొౌమనసులోని ఈర్ష్య ,అసూయ ద్వేషాలను మంటలో వేసి , పంటల పండుగ సంక్రాతికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుంజపడుగు నరేష్, యువసేన సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కమనీయం... కడురమణీయం...

# శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ వైభోగం

### - మల్కపేట రామాలయంలో భక్తుల సందడి

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మల్కపేట రామాలయంలో బుధవారం ఏకాదశి సందర్భంగా శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణం పూలతో, దీపాల వెలుగుతో అలంకరించబడి,మంగళ వాయిద్యాల నాదాలు, వేదమంత్రాల ప్రతిధ్వని భక్తుల హృదయాలను పరవశింపజేశాయి.ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పూజా శ్రద్ధతో కళ్యాణం జరిపించారు. పుణ్య దంప





తులు, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు-సునీల సతీ సమేతంగా పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు తరలి రావడం ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో కిటకిటలాడే వాతావరణంలో మార్చి పెట్టింది. అర్చకులు స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచులు దేవరాజు, కుంటెల్లి నాగరాజు, స్వామి,బొజ్జ మల్లేశం, ఉప సర్పంచ్ కట్లె బీరయ్య,మాజీ సర్పంచులు వంశీ, నాయకులు ఎదురుగట్ల అంజయ్య గౌడ్,బొల్లారం తిరుపతి,శివతేజరావు, మహేందర్,సిద్దంశెట్టి శ్రీనివాస్,పోట్లపల్లి గోపాల్ రావు,కాశవేని మహేష్ యాదవ్,సాయి కుమార్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కంకణాలను కలిసిన కాల్వ శ్రీరాంపూర్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ ను కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు పార్టీల నాయకులు బుధవారం కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. గత 28 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో పనిచేసి హైదరాబాదులో పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయి తన సొంత గ్రామానికి వచ్చిన సందర్భంగా రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ అతని భార్య ఈశ్వరి అలియాస్ రాంకో తో కలిసి మాట్లాడి తన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కంకణాలను కలిసిన వారిలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లు వంగల తిరుపతిరెడ్డి, లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, కిష్టంపేట్ సర్పంచ్ పురుషోత్తం భాగ్య- రవి, మార్కెట్ డైరెక్టర్ ఎనగంటి రవి,గీస రాజయ్య, కాసగోని కొమురెల్లి, శ్రీపతి మల్లేష్, మేడుదుల కుమార్, పురుషోత్తం సురేష్, చిక్కుల రాములు పాల్గొన్నారు.

## సర్పంచ్ కప్పల ప్రవీణ్‌కు 2004-05 ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఘన సన్మాన

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు గ్రామంలో బుధవారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్‌ను ఎలిగేడు గ్రామానికి చెందిన 2004--05 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 2004--05 బ్యాచ్ విద్యార్థులు మాట్లాడుతూ, యువకుడైన, విద్యావంతుడైన వ్యక్తి గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావడం గ్రామానికి అదృష్టమని పేర్కొన్నారు. ఎలిగేడు గ్రామ అభివృద్ధి కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ బ్యాచ్ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టే ఏ కార్యక్రమమైనా తమ వంతు బాధ్యతగా ముందుండి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ప్రతిసారి తమ ఎస్ఎస్‌సీ బ్యాచ్ తగిన సహాయం అందిస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ, తనను ఘనంగా సన్మానించిన 2004--05 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరి సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కప్పల సతీష్, మోహన్, వెంకటేష్, సతీష్, అనిల్, తిరుపతి , కిరణ్ ,కుమార్, రమేష్ ,సాయినాథ్, సురేష్ తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థులు,పాల్గొన్నారు.



## క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- ఎలిగేడు ఉప సర్పంచ్ ముంజం నరేష్ కుమార్**

**సూర్య ఎలిగేడు**



ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలు కలిపిస్తున్నాడని ఎలిగేడు గ్రామ ఉపసర్పంచ్ ముంజం నరేష్ కుమార్ అన్నారు. బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేజ్ క్రికెట్ టోర్నమెంట్లో ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని మానసిక ఉల్లాసం తో పాటు పరిచయాలు క్రమశిక్షణ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు ఎలిగేడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ సంస్కృతి, ఐక్యతకు ముగ్గుల పోటీలు

**- సర్పంచ్ మద్దెల రమాదేవి- సంపత్**

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో బుధవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి - సంపత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మద్దెల రమాదేవి - సంపత్ మాట్లాడుతూ, మహిళలు, యువతులలో ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు సాంప్రదాయ సంస్కృతిని కాపాడేందుకు ఈ ముగ్గుల పోటీలను గ్రామ స్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు పోటాపోటీగా పాల్గొని రంగు రంగుల కలర్లతో ఆకర్షణీయమైన ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఒకరిని మించి మరొకరు వేసిన అందమైన ముగ్గులు గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.పోటీల్లో ఉత్తమమైన ముగ్గులను ఎంపిక చేసి విజేతలను ప్రకటించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరిబాబు,మాజీ సర్పంచ్ సంగీత - సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రేమలత - కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం....

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని మారేడుగొండ గ్రామంలో సర్పంచ్ గుర్రం దేవేంద్ర నాగరాజు బుధవారం అభివృద్ధి పనులకు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుర్రం శ్రీధర్



వార్డు సభ్యులు గడ్డం అనిల్, చింతల లలిత, సిరిసెటి కృష్ణ మోహన్, గోవిందుల కొమురయ్య, దొడ్ల శ్రీనాథ్, అసంపెల్లి రామ్మోహన్, కానుగుల లక్ష్మీ, దొడ్ల లలిత, అంబాల బుచ్చమ్మ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లి వద్దకు చేరి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లాపాపలను చల్లంగా చూడాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారి రమేష్, ముదురాజ్ సంఘం నాయకులు రానవేన శ్రీనివాస్, చొప్పరి సదానందం, చిలువేరు శ్రీనివాస్, చెప్యాల శ్రీనివాస్, రానవేన రమేష్ ,బండారి ఓదెలు, రానవేన క్రాంతి, అక్కల రవి, బంగారి శ్రీనివాస్, వార్డు సభ్యులు, ముదిరాజ్ కుల సంఘం పెద్దమనుషులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## Arive Aliveలో సమస్యల పరిష్కరాం

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల గొల్లపల్లి మండలం లోని శ్రీరాములపల్లి గ్రామంలో గల పెట్రోల్ బంక్ దగ్గరలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత కారణంగా దారిన పోయే వాహనాలకు మరియు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారి, ప్రమాదాలకు దారి తీసే విధంగా ఉండడంతో, ప్రజల రవాణా సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని, Arive Alive లో భాగంగా ఎఎంసి వైస్ చైర్మన్ రాజిరెడ్డి, గడ్డం తిరుపతి ల సహకారంతో గొల్లపల్లి ఎస్సై ఎం.కృష్ణసాగర్ రెడ్డి, గుంతను కంకర సిమెంట్ తో పూడ్చి సమస్యను పరిష్కరించారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణకు ఏర్పాట్లు

**సూర్య, ఇల్లంతకుంట.**

మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో ఈ నెల 28నుండీ 31 వరకు కొనసాగే సమ్మక్క-సారలమ్మ జాతర జాతర నిర్వహణకు అన్నీ విధాలా సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాట్లు షురూ చేసినట్లు సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవకమిటీ బుధవారం ప్రకటనలో తెలిపింది.28న బుధవారం రాత్రి 10 గంటలకు సారలమ్మ గద్దెకు వచ్చుట,అదే రోజు రాత్రి ఒగ్గు కథ, 29 న గురువారం ఉదయం 6:30 గంటలకు సమ్మక్క గద్దెకు వచ్చుట, ఉదయం 7:00 గంటల నుండి భక్తులు మొక్కులు చెల్లింపు,30న శుక్రవారం జాతర మహోత్సవం,31న శనివారం అమ్మవార్ల వన ప్రవేశం ఉంటుందని,భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి మొక్కులు చెల్లించి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని మనవి చేశారు.భక్తులకు అన్నీ విధాలా సౌకర్యాలు వుండేలా పనులను చేపట్టినట్లు కమిటీ వివరించింది.

## రోడ్డు ప్రమాదాల నివారణకే తనిఖీలు

**- ఎస్ఐ కొట్టే ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రోడ్డు ప్రమాదాల నివారణకే వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. 2026 రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి పై కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు భద్రత కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. వాహనదారులు తప్పకుండా తమ వాహనాల యొక్క రుజువు కాగితాలతో పాటు ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి వాహనదారుడు సురక్షితంగా వాహనాలు నేర్పడం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ వాహనాల తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ బాబు సిబ్బంది మల్లయ్య, రమీజ్ తదితరులు ఉన్నారు.